# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :3ఇ-00 (కాంప్లిమెంటరీ కాపీ) సోమవారం22 జులై2024 పేజీలు : 12

Digital Edition


## అమెరికా ప్రెసిడెంట్ రేసు నుంచి బైడెన్ ఔట్

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి పోటీ చేసేందుకు బరిలోకి దిగిన జో బైడెన్ ఇప్పుడు యూటర్న్ తీసుకున్నారు. ఎన్నికల రేసు నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. పార్టీ, దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. తన నిర్ణయంపై త్వరలోనే వివరణ ఇస్తానని తెలిపారు. కాగా బైడెన్ అభ్యర్థిత్వంపై సొంత పార్టీ నేతల (డెమోక్రాట్లు) నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే.



## లష్కర్ బోనాల మహోత్సవంలో ముఖ్యమంత్రి

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**

ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలందరిపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని ప్రార్థించారు. ముఖ్యమంత్రి తోపాటు పూజలో మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్, రాజ్యసభ ఎంపీ శ్రీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు శ్రీ దానం నాగేందర్, శ్రీ శ్రీగణేష్, ఎమ్మెల్సీ శ్రీ బల్మూర్ వెంకట్, పలువురు ముఖ్యులు పాల్గొన్నారు.



## గవర్నర్ ను కలిసిన జగన్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

ఆంధ్రప్రదేశ్లో వైసీపీ శ్రేణులపై జరుగుతున్న దాడులపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఆదివారం సాయంత్రం వైసీపీనాయకులతో కలిసి రాజ్భవన్లో గవర్నర్ను కలిశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొనసాగుతున్న అరాచక పాలన, హత్యలు, దాడులు, విధ్వంసాలను జగన్ వివరించారు. వినుకొండలో వైసీపీ కార్యకర్త దారుణ హత్య, పుంగనూరులో ఎంపీ మిథున్రెడ్డి పై రాళ్లతో దాడి, గత 45 రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘటనలను వివరించారు. విధ్వంసాల ఆధారాలు, వీడియోలను గవర్నర్కు అందించారు.



## ఒడిశా పీసీసీ రద్దు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీఫలితాలు వైఫల్యంపై కాంగ్రెస్అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఒడిశా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ( ఒడిశా పీసీసీ)ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రద్దుచేశారు. ఒడిశా అధ్యక్షుడితో సహా మొత్తం పీసీసీని రద్దు చేయాలన్న ప్రతిపాదనను ప్రెసెడెంట్ ఖర్గే ఆదివారం ఆమోదం తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు, పీసీసీ, ఆఫీసు బేరర్లు, ఎగ్జిక్యూటీవ్ కమిటీ, జిల్లా, బ్లాక్, మండల్ కాంగ్రెస్ కమిటి, ఫ్రంటల్ ఆర్గనైజేషన్లు, పలు విభాగాలు, సెల్స్ను రద్దుచేసినట్లు అధ్యక్షుడు ఖర్గే ఒక ప్రకటనలో వెల్లడించారు.తిరిగి పీసీసీని ఎంపిక చేసే వరకు డీసీసీ ప్రెసిడెంట్లను పీసీపీ ప్రెసిండెంట్లుగా నియమిస్తున్నట్లు తెలిపారు. రద్దు అయిన ఒడిశా పీసీసీకి ఇప్పటివరకు ప్రెసిడెంట్గా సరత్ పాట్నాయన్ పనిచేశారు.



## ఎర్రబంగారంలా మారిన టమాటా..?

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**

తెలంగాణ వ్యాప్తంగా టమోటా రేట్లు భారీగా పెరుగుతుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. వారం రోజులలో కిలో టమోటా 30 రూపాయలు నుండి 80 రూపాయలకు పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు టమోటా పంటలు దెబ్బతినడం, దిగుబడులు తగ్గిపోవడంతో టమోటా రేట్లు భారీగా పెరుగుతున్నాయి. 30 రూపాయలు ఉన్న కిలో టమోటా రెండు రోజులలో 80 రూపాయలకు పెరిగింది.



## ఇంకా కొన్ని రోజులే బిజెపి పాలన

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**

కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఎక్కువ కాలం పాలన

కొనసాగించలేదు.. త్వరలోనే పడిపోతుందని సమాజ్వాదీ పార్టీ చీఫ్, ఎంపీ అఖిలేష్ యాదవ్ జోస్యం చెప్పారు . మతం పేరిట రాజకీయాలు ఎన్నో రోజులు నిలబడవు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.అఖిలేష్ యాదవ్ ప్రస్తుతం బెంగాల్లో సందర్భంగా అఖిలేష్ ఆదివారం బెంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నేతృత్వం జరిగిన 'ధర్మతల ర్యాలీ'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ..'మతం పేరిట దేశాన్ని విభజించేందుకు కుట్రలు పన్నుతున్న శక్తులు తాత్కాలికంగా విజయం సాధించవచ్చు. కానీ, అంతిమంగా ఓడిపోతాయి. పశ్చిమ బెంగాల్ ప్రజలు బీజేపీని ఓడించారు. అధికారంలోకి వచ్చిన వారు చుట్టం చూపుగానే ఉంటారు.



# తెలంగాణ ఉద్యమకారునికి అమెరికాలో సన్మానం



భువనగిరి జులై 21 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సుంకిశాల గ్రామానికి చెందిన తెరాస రాష్ట్ర నాయకులు తెలంగాణ ఉద్యమకారులు.భువనగిరి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన.పైళ్ళ రాజవర్ధన్ రెడ్డి . తన అమెరికా పర్యటనలో భాగంగా సుంకిశాల గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ పైళ్ళ వెంకట్ రెడ్డి మరియు మరికొందరు తెలంగాణ ఎన్ఆర్ఐ మిత్రులు రవి ప్రశాంత్ రెడ్డి గోపీచంద్ దీపక్.లు.మర్యాదపూర్వకంగా కలసి శాలువా తో ఘనంగా సత్కారించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో తనను సత్కరించిన ప్రవాస భారతీయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# అల్లంపూర్,డివిజన్,లోనివ్యవసాయ,అధికారులుమరియు,విస్తరణఅధికారులతోప్రత్యేకసమావేశం నిర్వహించిన...

డివిజన్,సహాయవ్యవసాయ సంచాలకులు ఎం సక్రియ నాయక్.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా





జోగులాంబగద్వాలజిల్లా ఎర్రవల్లిమండలంపుట్టాం దొడ్డి రైతువేదికనందు20 జులై 2024 శనివారంన సాయంత్రం4.00గంటలకుఅల్లంపూర్,డివిజన్,సహాయ,వ్యవసాయసంచాలకులు ఎం.సక్రియ నాయక్ఆధ్వర్యంలోఅల్లంపూర్,డివిజన్లోనిమండలాలైన అల్లంపూరు, ఉండవెల్లి,మానవపాడు, మరియుఇటిక్యాల,ఎర్రవల్లిమండలాలకుసంబంధించినవ్యవసాయఅధికారులుమరియువ్యవసాయ విస్తరణ అధికారులు తోప్రత్యేకసమీక్షసమావేశము నిర్వహించారు. ఈ,సందర్భంగాఅలంపూర్,డివిజన్,సహాయవ్యవసాయ సంచాలకులు ఎం సక్రియనాయక్,మీడియాతోమాట్లాడుతూ,ముఖ్యంగా(మూడు)ప్రధానమైన అంశాలు అనగా పంటలనమోదుకార్యక్రమము వానకాలం 2024 సీజన్లోసాగుఅయినవివిధ పంటలనువ్యవసాయ విస్తరణఅధికారులు,పంటపొలాలనుక్షేత్రస్థాయిలో సందర్శించి జులై 30.2024 వరకు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.అలాగే తెలంగాణరాష్ట్రప్రభుత్వముప్రతిష్టాత్మకంగాప్రవేశపెట్టినరైతులరుణమాఫీ పథకము గురించి వ్యవసాధికారులుమరియువిస్తరణఅధికారులు రుణమాఫీకిసంబంధించిన ఏదైనా సమస్యలు ఉంటేవారినినేరుగాసంప్రదించిరుణవిముక్తిచేసుకోగలరని రైతులకుఆయన తెలియజేశారు.అదే విధంగా రైతు రైతు బీమా పథకముఈ2024 సంవత్సరంలోరెన్యువల్ చేయవలసిన రైతులు కొత్త పట్టా పాస్పుస్తకాలు వచ్చిన రైతులు అలాగే పోయినసారి,బీమాచేయించుకోకుండా మిగిలి ఉన్న రైతులుసంబంధిత వ్యవసాయవిస్తరణఅధికారులను కలిసినమోదు చేసుకోవాల్సిందిగారైతులకు,తెలియజేయుచున్నాము.రెన్యువల్,కొరకు జూలై 30.2024లోపు అలాగేకొత్తపాసుపుస్తకాలువచ్చినరైతులుఆగస్టు 15లోపు రైతు బీమా దరఖాస్తులోనామినిపేరును,పేర్కొంటూ,నమోదుచేయించుకోవాల్సిందిగా అలంపూర్,డివిజన్,వ్యవసాయసహాయసంచాలకులుఎం.సక్రియనాయక్,రైతులకుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు అనిత,సురేఖ మరియు ఎండిఆయుబ్,ఇటిక్యాల మరియువివిధమండలాల విస్తీర్ణ అధికారులు తదితరులుపాల్గొన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ ఓనర్స్ ఘనంగా దారి మైసమ్మ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



ఆషాడ మాసం ఆదివారం రోజున జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ట్రావెల్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట నుండి హుజరాబాద్ వెళ్లే దారి ఇందిరానగర్ లో గల దారి మైసమ్మ గుడి వద్ద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణం నుండి సుదూర ప్రాంతాలకు పగలనకా రాత్రనకా రోడ్డు వెంట వెళ్లే క్రమంలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంఘటనలు జరగకుండా ఎల్లవేళలా దారి మైసమ్మ కాపాడుతుందని అందుకు దారి మైసమ్మ తల్లికి గొర్రె ,పొట్టేలును బలి ఇచ్చి మొక్కు తీర్చుకున్నామని సంతోషం వ్యక్తం చేస్తూ జమ్మికుంట పట్టణంలోని ప్రైవేటు ట్రావెల్స్ కార్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ . ఈ కార్యక్రమంలో , , ఓనర్స్, జగ్గయ్యపల్లి సర్పంచ్ వంశీధర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, యామ శేఖర్, కారుకూరి రాగవర్ధన్, గోనే రాజు, కంకల శ్రీకాంత్, నూక విరుపాక్ష లింగం, వంశీకృష్ణ, సంతోష్, సాయి ,, డ్రైవర్లు పాల్గొన్నారు.

# బోనాల పండగ వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



ప్రజా గొంతుక న్యూస్/ దుండిగల్/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెళ్లి మెల్లి సురేష్..

లికుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంబిపూర్ గ్రామంలో జరిగిన బోనాల పండుగ వేడుకలకు హాజరైన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దీవెనలు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..



# సాయిబాబా ఆలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట పట్టణంలోని శ్రీ లక్ష్మీ గణపతి షిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయ అర్చకులు సముద్రాల ప్రసాదాచార్యులు, కిషోర్ ఆచార్యుల ఆధ్వర్యంలో పంచామృతాలతో నవగ్రహ అభిషేకం, నిర్వహించి స్వామివారిని పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అడవిలో ఉన్నా బోనులో ఉన్నా పులి పులే.. మీర్పేట్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు



అవిశ్వాస తీర్మానంలో నెగ్గిన మేయర్ డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లకు ధన్యవాదాలు తెలిపిన సబితా ఇంద్రారెడ్డి
ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై21 (చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం పరిధి,.. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అధికారపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాన పద్మ వ్యూహ కుట్రలును చేదించి మరో మారు మీర్పేట్ గడ్డ బిఆర్ఎస్ అడ్డ అని నిరూపించిన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు జిల్లెల గూడా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి పార్టీ కోసం నిరంతరం కష్టపడి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులు , నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేస్తూ,.. అవిశ్వాస తీర్మానంలో గెలిచి పార్టీ పేరును ఉన్నత స్థానంలో నిలిపిన మేయర్ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లును, నాయకులను, శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగినది. మరియు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజాప్రతినిధులకు దిశా నిర్దేశం చేస్తూ ఇదే స్పూర్తిని కొనసాగిస్తూ రాబోవు స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని కోరారు.ఆర్కల కామేష్ రెడ్డి మీర్పేట్ బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్

# కదిలించే కాంతి గురువు



గురు పూర్ణిమ మహోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెల
ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 21 (చిక్కిరి. శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, నాదర్గుల్ గ్రామంలోని శ్రీ సద్గురు సాయిబాబా ఆలయంలో గురు పూర్ణిమ పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సద్గురు సాయిబాబా ఆలయ చైర్మన్ మర్రి అంజి రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములుని సన్మానించడం జరిగింది. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ...........గు అంటే చీకటి, రు అంటే కాంతి అజ్ఞానపు చీకటిని నిర్మూలించేది గురువు ఒక్కరే అని అన్నారు. కాంతి లేకపోతే మనకు ఏదీ తెలియదు గురువులు కాంతిని ఇస్తారు జీవనం అనే చీకటిని చేదించడానికి ప్రతి మనిషికి గురువు ఎంతో అవసరం మరి అలాంటి పర్వదిన సందర్భంగా గురువులందరికీ గురు పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ మెంబర్ పాలు బాయ్ అశోక్, నిమ్మల రవికాంత్ గౌడ్, అరేందర్ రెడ్డి మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ప్రకటన చేయాలి




సంగిశెట్టి క్రిస్టఫర్
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం
వలిగొండ జులై 21 ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ఈనెల 23 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం.రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఉద్యమకారుల సమస్యలపై ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేస్తూ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే చాంద్ మహిళా అధ్యక్షురాలు గంధ మల్ల.మల్ల మ్మ. ఐటి పాముల పుష్ప. జిల్లా నాయకులు మల్లం వెంకటేశం మంటి రమేష్. ఎక్కల దేవి శ్రీనివాస్. బందారపు రాములు. శ్రీనివాసచారి. మంటి లింగయ్య మంటి శంకర్. ఈతప మల్లేశం. తదితరులు పాల్గొన్నారు

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కార్తీక్ రెడ్డి



ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 21 (చిక్కిరి శ్రీకాంత్)

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ, శంషాబాద్ పట్టణంలో జరుగుచున్న ఆషాడ బోనాల సందర్భంగా పలు ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న... తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తధానంతరం వేద పండితులు కార్తీక్ రెడ్డి గారికి తీర్థప్రసాదములు అందజేశారు బోనాల ఉత్సవాలకు విచ్చేసిన కార్తీక్ రెడ్డి కి ఆలయ కమిటీ, నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరికీ మహంకాళి ఉజ్జయిని ఆషాడ మాస బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సిరి సంపదలతో తలతూగాలని ప్రార్ధించానని తెలిపారు .ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అల్కాపూరి సాయిబాబాను దర్శించుకున్న దేప సురేఖ భాస్కర్ రెడ్డి



ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 21 (చిక్కిరి శ్రీకాంత్)

గురు పౌర్ణమి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం అల్కాపూరి సాయిబాబా దేవాలయంలో సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రామకృష్ణ పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిదేప భాస్కర్ రెడ్డి మరియు పిట్ట సుమతి హరినాథ్ రెడ్డి గారు, అలయ ప్రధాన అర్చకులు జయంత్, ఈ ఎస్ బి శ్రీనివాస్, బొడ్డుపల్లి మహేందర్, పెద్దవూర సైదులు, కోటేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ జాతి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణం ఆదివారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు ఘనంగా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య తో కలిసి ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు కేక్ కట్ చేసినారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే కి మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరి తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధిర మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు రైన్ కోట్లు పంపిణి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



మధిర లో ఏడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలకు మధిర మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు రక్షణ కొరకు వర్షా నికి ఇబ్బందులు పడకుండా ఉండటానికి మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయాకర్ చేతుల మీదగా పారిశుధ్య కార్మికులకు రైన్ కోట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కమీషనర్ అహ్మద్ సఫి ఉల్లా 8వార్డ్ కౌన్సిలర్ అప్పారావు 11వ వార్డ్ కౌన్సిలర్ మాధురి 14వ వార్డ్ కౌన్సిలర్ వంకాయపాటి నాగేశ్వరరావు17వ వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరావు19వ వార్డ్ కౌన్సిలర్ మాదవి హెల్త్ ఇంచార్జ్ రేవతిమునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపన ఎల్లమ్మ పోచమ్మ బోనాలు కార్యక్రమాలలో పాల్గొన్న కేఎల్ఆర్ మరియు అనితరెడ్డి



ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 21 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కెఎల్ఆర్ మరియు రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత అమీర్పేట్ గ్రామానికి రావడం జరిగినది బుడ్రాయి ప్రతిష్టాపన మరియు మరియు ఎల్లమ్మ మరి పోచమ్మ బోనాలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో అమీర్పేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు మరియు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు మరియు సోషల్ మీడియా మరియు మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యొక్క కార్యక్రమంలో భారీగా పాల్గొనడం జరిగినది కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# సర్వదేవతల సమ్మేళనం.. బొడ్రాయి సంబరం



అమీర్పేట్ బొడ్రాయి పండుగలో పాల్గొన్న శ్రీరాములు అందెల
పజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 21 (చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్, అమీర్పేట్ గ్రామంలోని బొడ్రాయి పండుగ లో పాల్గొన్నారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ . ఈ సందర్భంగా అమీర్పేట్ గ్రామ పెద్దలు, జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్యగౌడ్, గ్రామ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ శ్రీరాములుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ , రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు యదీష్, మండల బీజేవైఎం అధ్యక్షులు శ్రవణ్, రఘు గౌడ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు న్యాయం చేయాలి



అసెంబ్లీలో ప్రకటన చేయాలి
వలిగొండ జూలై 21 ప్రజా గొంతుక ప్రతినిధి.

తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం.చేయాలని ఈనెల 23 నుండి జరుగు అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలని వలిగొండ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా కమిటీ విజ్ఞప్తి చేసింది ఈ సందర్భంగా గంధమాల మల్లమ్మ ఐటపాముల పుష్ప మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉద్యమకారుల న్యాయం చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారు అన్నారు

## గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబాను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 21 (చిక్కిరి శ్రీకాంత్)

గురు పౌర్ణమి సందర్భంగా చారిత్రాత్మకమైన దిల్సుఖ్ నగర్ సాయిబాబా దేవాలయంలో సాయిబాబాను దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్న మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి మరియు వెంట మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బేర బాలకిషన్ (బాలన్న ).. రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు నల్లేంకి ధనరాజ్ గౌడ్. సరూర్నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని శంకర్ యాదవ్.. సీనియర్ నాయకులు కాందాడి జంగారెడ్డికు సాయిబాబా దేవాలయం పాలకమండలి సభ్యులు గుండ మల్లయ్య గుప్తా .. వనంయాదయ్యగుప్తా శ్యామ్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ శాలువాలతో ఘనంగా సత్కరించి వేద పండితుల చేత శుభాశీస్సులు అందజేశారు

# మానవతా దృక్పథం చాటుకున్న కేఎల్ఆర్



ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 21 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గంలో అమీర్పేట్ గ్రామ కార్యక్రమానికి వెళుతుండగా మహేశ్వరం గ్రామ కేంద్రంలో మోటార్ బైక్ వేసుకొని వెల్తూ స్కిప్ అయి కిందపడిన అతన్ని కేఎల్ఆర్ కారు దిగి అతని పరామర్శించి స్థానిక హాస్పిటల్ కి తరలించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చెప్పి కార్ ఇచ్చి హాస్పిటల్ కి పంపించారుమరోసారి కేఎల్ఆర్ మానవతా దృక్పథాన్ని చూపించారు.

## బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 21 (చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం పరిధి..మహేశ్వరం మండల కేంద్రం అమీర్పేట్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమములోభాగముగా ,..బోనాల ఉత్సవాలు,సర్వదేవతల సమ్మేళం బొడ్రాయి ప్రత్యేక పూజా కార్యక్రమములో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాల సబితాఇంద్రారెడ్డి మరియు యువ నాయకులు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి సర్వదేవతల సమ్మేళనమైన బొడ్రాయి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలు అమ్మవారి దయవలన సుఖ సంతోషాలతో సిరిసంపదలతో పసిడి పంటలతో వర్ధిల్లాలని సర్వదేవతలను ప్రార్ధించారు .ఈ బొడ్రాయి మహోత్సవ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుబ్రహ్మ గురుర్విష్ణు: గురుర్దేవో మహేశ్వర: గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమ:



ప్రజా గొంతుక న్యూస్/ కుత్బుల్లాపూర్/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్..

గురుపౌర్ణమి సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ సీనియర్ సిటిజెన్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు %ం% నిజాంపేట్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు గురుపౌర్ణిమ సందర్భంగా శ్రీశ్రీశ్రీ సాయిబాబా దేవాలయం నందు ఈరోజు పూజా కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద, స్థానిక డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్ మాధవి గారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలాజీ నాయక్,బొర్రా దేవి, గాజుల సుజాత, సీనియర్ నాయకులు కోలన్ సునీల్ రెడ్డి, నాయకులు సాంబశివారెడ్డి , నిజాంపేట్ శ్రీ శిరిడి సాయిబాబా మందిరం ఆలయ కమిటీ వ్యవస్థాపకులు శ్రీ ఏనుగుల సురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు ఏనుగుల రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,సీనియర్ సిటిజన్స్ జగన్ మోహన్, వారి బృందం, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## మధిర మత్స్య సహకార సంఘ సభ్యుల అక్రందన

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



నుండి కురుస్తున్న వర్షాలకు మధిర పెద్ద చెరువు కు వచ్చే వాగులు కుంటలు పొంగి పోర్లటం వల్ల పెద్ద చెరువు లో చేపలు పెద్దమోత్తంలో పొలాల్లాలో చిక్కుకొని పోవటం వల్ల చెరువు పై ఆధారపడి జీవిస్తున్న సభ్యుల కుటుంబాలు ఆందోళ్ళన చెందుతున్నారు.గత మూడు నెలలు నుండి అధికారులకు మా బాధలు మోరపెట్టిన చేపలు పట్టుబడికి పర్మిషన్ ఇవ్వకుండా జాప్యం చేస్తున్న కారణంగా చేపలు, చేరువు నుండి బయటకు వెళ్ళుట వల్ల సభ్యులు నష్ట పోతున్నారు.మా సంఘంలో గట్టిగుండే రవి (చంటి ) రెడిపంగి యేసు, సగుర్తి ప్రభాకర్ గద్దల కిరణ్ మరియు దుబాసి యేసు అనే వ్యక్తులు సంఘం పై వ్యతిరేక ప్రచారం చేస్తూ సంఘం పై అధికారులకు,తప్పుడు పిటిషన్ లు ఇస్తు నాలుగు వందల మంది సభ్యుల పొట్ట కోటే ప్రయత్న చేస్తున్న వాళ్ళ పై శాఖ పరమైన చర్యలు తీసుకోని, వర్షాలకు చెరువు నిండి అలుగు పారితే సంఘ సభ్యులు పూర్తిగా నష్టపోతాం, ఇప్పటికే హైదరాబాద్ నుండి ఖమ్మం వరకు ఉన్న అధికారులకు మా గోస చెప్పటం జరిగింది 2024 -2025 వరకు చెరువు కు లీజ్ కుడా కట్టటం జరిగింది,దయచేసి మధిర పెద్ద చెరువు లో చేపలు పట్టుబడికి పర్మిషన్ ఇవ్వగలరని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కి బోనాలు, మొక్కులు సమర్పించుకున్న భక్తులు

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



గౌడ కులస్తుల ఆరాధ్య దైవ మైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు సుల్తానాబాద్ పట్ట ణంలో ఆదివారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వ హించారు. ఈ బోనాల ఉత్స వాల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలను పురస్కరించుకొని మహిళలు భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తుకొని వీధి వీధిన డప్పు చప్పులతో బైండ్లవారి విన్యాసాలతో,శివ సత్తుల పూనకాలతో ఊరేగిం పుగా ఎల్లమ్మ ఆలయం వరకు తరలి వెళ్లారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, గడ్డం అంజయ్య గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, మంద మల్లయ్య గౌడ్,అంతటి లచ్చయ్య గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, పోడేటి వెంకటేష్ గౌడ్, సంతోష్ గౌడ్, కొయ్యడ ఎల్లయ్య గౌడ్,మంద మధుకర్ గౌడ్,ఆనపురం శ్రీనివాస్ గౌడ్,కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్,బత్తిని కృష్ణ గౌడ్,మంద నాగార్జున గౌడ్, మంద శివ గౌడ్,అంతటి చిరంజీవి, బైరగోని ప్రభాకర్ గౌడ్ తో పాటు అధిక సంఖ్యలో గౌడ సంఘ నాయ కులు,యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో గురుపూర్ణిమను పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేసిన అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ,గురు బ్రహ్మ: గురు విష్ణు: గురుదేవో మహేశ్వరః, గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః. బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుని తరువాత భారతీయ సంస్కృతిలో పూర్వం నుండి గురువులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. గురువు అంటే అజ్ఞానం అనే చీకటి పొరలను పారదోలి జ్ఞానమనే వెలుతురును అందించే ఒక గొప్ప శక్తి అని, పూర్వకాలంలో వేదాలను ఏకం చేసి పంచమ వేదంగా మహాభారతాన్ని వినాయకుడి సాయంతో గ్రంథస్థం చేసి ప్రపంచ మానవాళికి దిశా నిర్దేశం చేసిన వ్యాస మహర్షికి కృతజ్ఞతగా ప్రతిఏటా జూలై 21న ఆషాడ మాస శుద్ధ పంచమిని గురు పూర్ణిమ లేదా వ్యాస పూర్ణిమగా జరుపుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, కోశాధికారి పూసాల సాంబమూర్తి ,సభ్యులు చకిలం వెంకటేశ్వర్లు, నాగమల్ల ప్రశాంత్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు కొమ్ము కుమార్, మహమ్మద్ ఆరిఫ్, పురం సునీత, వినయ్ సాయిబాబా ఆలయ పురోహితులు సంజయ్, పాఠశాల డైరెక్టర్ మాటేటి క్రిష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఆహా !! ఏమి రోడ్డు

అధ్వాన్నంగా జమ్మికుంట టు గుంపుల రహదారి
జమ్మికుంట నుండి కాల్వ శ్రీరాంపూర్ రహదారి అత్యంత అధ్వాన స్థితికి చేరుకుంది.
రోడ్డు మొత్తం గుంతల మయమై పోయింది.
గుంతల్లో ఇరుక్కుపోయి గమ్యం చేరుకుంటామో లేదో!

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్





నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే జమ్మికుంట నుండి సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్ రహదారి అత్యంత అధ్వాన స్థితికి చేరుకుంది. ప్రయాణికుల పాలిట నరకం చూపిస్తుంది. రోడ్డు మొత్తం గుంతల మయమై పోయింది. రోడ్డుపైన అనేకచోట్ల వర్షపు నీరు నిలిచి రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. వారి డ్రైవింగ్ నైపుణ్యానికి విషమ పరీక్ష పెడుతోంది. ఏమాత్రం అజాగ్రత్తగా వాహనాన్ని నడిపినా పరలోక ప్రయాణానికి గ్యారెంటీ గా దారి లభిస్తుంది. జమ్మికుంట సుల్తానాబాద్ రహదారిలో ఒక భాగమైన ఈ రోడ్డు తనుగుల క్రాసింగ్ నుండి గుంపుల వరకు ప్రయాణికులకు చుక్కలు చూపెడుతుంది. నిత్యం ప్రజలు తమ అవసరాల కోసం ఆటోలలో ఈ రోడ్డుపై ప్రయాణిస్తారు. జమ్మికుంట నుండి సుల్తానాబాద్ శ్రీరాంపూర్ పెద్దపల్లి లొ ని వివిధ గ్రామాల ప్రజలు తమ అవసరాల నిమిత్తం నిత్యం ఈ రోడ్డుపై ప్రయాణిస్తారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ రోడ్డు దారుణంగా చెడిపోయిన స్థితిలోకి చేరింది. ఇప్పుడు వారి ప్రయాణాలు ప్రశ్నార్థకంగా మారాయి. అత్యవసరంగా ఆటోలలో ప్రయాణించాలంటే వీలు కావడం లేదు. కారులో ప్రయాణించాలంటే నరకమే మరి.గుంతల్లో ఇరుక్కుపోయి గమ్యం చేరుకుంటామో లేదో తెలియని అయోమయ పరిస్థితి నెలకొని ఉంది. ఈ రహదారి గత ప్రభుత్వ హాయంలో నైన పట్టించుకోలేదు ఇప్పటికైనా ప్రజల పట్ల దయ తలచి రోడ్డు పనులు ప్రారంభం చేయాలని వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా నిర్మాణం పూర్తి కాకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. రోడ్డు దుస్థితిపై నోరు మెదపని నాయకుల వైఖరిని తప్పుపడుతూ ఇప్పుడు ఏమైందని ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్డుపై నాయకులు తమ కారులను నడిపి ర్యాలీలు నిర్వహించాలని కోరుతున్నారు. ఇప్పటికే గత పది పదిహేను రోజుల నుండి నలుగురు అయిదు గురు ప్రాణాలు విడిచారు.ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి వెంటనే ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ముందంజ



ప్రజా గొంతుక /కేసముద్రం //జూలై (21

సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ముందంజలో ఉంటుందని క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ టి.లక్ష్మీనర్సింహారావు అన్నారు.కేసముద్రం గణపతి ఫంక్షన్ హాల్ లో శనివారం రాత్రి లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులుగా మామిడి అశోక్,కార్యదర్శిగా రావుల నవీన్ రెడ్డి,కోశాధికారిగా లక్కాకుల సత్యనారాయణ లతో ఇన్స్టాలేషన్ ఆఫీసర్,ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ మాట్లాడుతూ..అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల్లో లయన్స్ క్లబ్ సామాజిక సేవలు కొనసాగుతున్నాయని తెలిపారు.మహోన్నత సేవా చరిత్ర గల లయన్స్ క్లబ్ లో సభ్యులుగా ఉండడం గర్వకారణమని అన్నారు.కేసముద్రం నూతన కమిటీ బాధ్యులు క్లబ్ సేవలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ ఆర్.వెంకట్ రెడ్డి,జోన్ చైర్ పర్సన్ రావుల రవిచందర్ రెడ్డి,వెంకటేశ్వరరావు, కార్యక్రమ చైర్మన్ చిర్ర యాకాంతం గౌడ్,కో చైర్మన్ చందా గోపి,చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్,ఫాస్ట్ జడ్పీలు ఊకంటి యాకూబ్ రెడ్డి, యర్నం శ్రీరాములు,పాస్ట్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్,పరాంకుశం శ్రీహరి,శాకూరి నర్సయ్య , మహబూబాబాద్,తొర్రూరు క్లబ్ ల ప్రతినిధులు పాల్గొన్నారు....

## సమగ్రశిక్షా ను విద్యాశాఖలో విలీనం చేయాలి



జిల్లా సమగ్రశిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గాంగ్య నాయక్.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): విద్యాశాఖలో గత 21 సంవత్సరాల నుంచి సమగ్రశిక్షా కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను విద్యాశాఖలో పూర్తిగా విలీనం చేసి ఉద్యోగులు అందరినీ క్రమబద్ధీకరణ చేయాలని వికారాబాద్ జిల్లా సమగ్రశిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గాంగ్య నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం సమగ్రశిక్షా ఉద్యోగులందరితో కలిసి పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి నివాసానికి వెళ్ళి ఎమ్మెల్యేతో ఫోన్ లో మాట్లాడి తన వ్యక్తిగత సహాయకుడిగా ఉన్న నవాజ్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడుతూ కచ్చితంగా సమగ్రశిక్షా ఉద్యోగుల ప్రస్తావన సీఎం రేవంత్ రెడ్డి విద్యపై సమీక్ష చేసినప్పుడు వచ్చిందని తెలిపారు.తొందరలోనే మీ రాష్ట్ర, జిల్లా బాధ్యులతో సీఎంని కలిపించి మీకు న్యాయం చేయడానికి కృషి చేస్తానని చెప్పడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెసేంజర్ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, ఆపరేటర్ల ప్రతినిధి నజీర్,మోహన్, రఘు,సీఆర్పీలు శేఖర్,విజయ్, రాఘవేందర్,శ్రీనివాస్,మహిపాల్, సోమ్లా,రాజు,యంఐఎస్ సంతోష్ రెడ్డి,పీటీఐలు జంగయ్య,సత్యం, పాండురంగం,లక్ష్మయ్య,రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలి. పోలీస్ ఆధ్వర్యంలో పల్లె నిద్ర.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్






గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతు, శాంతి భద్రతల పరిరక్షణ చేయుట ముఖ్య ఉద్దేశమని సిఐ సుబ్బారెడ్డి , ఎస్ఐ శ్రావణ్ కుమార్, నరేష్,లు అన్నారు . మండలంలోని గర్రెపల్లి గ్రామంలో శనివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని గ్రామ ముఖ్య నాయకులు ,అన్ని పార్టీల నాయకులు, ప్రజలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి సిఐ సుల్తానాబాద్ మాట్లాడుతూ, ప్రజలకు మీ రక్షణ భద్రత గురించి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ పోలీస్ మీ కోసం ఉంటుందనే నమ్మకం కల్పిస్తూ అసాంఘిక శక్తుల ను కట్టడి చేయడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ప్రజలతో మమేకమైతు సమస్యల పరిష్కారం కోసం గ్రామాలలో పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమాన్ని చేపట్టిందని సీఐ తెలిపారు. గ్రామాలలో పోలీస్ నైట్ హాల్ట్ వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని శాంతియుత వాతావరణం కల్పించడంతోపాటు పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించవచ్చని గ్రామాల్లో కేసుల వివరాలు, లా అండ్ ఆర్డర్ సమస్యలు ,ఇతర సమస్యలు తెలుసుకోవచ్చునని, ఘర్షణలు జరగకుండా నిరోధించవచ్చని అన్నారు .గ్రామాలలో అపరి చిత వ్యక్తులు కనిపించిన, ఏమి జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు

## శంషాబాద్ లోగ్రామ దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని,ప్రార్థించినట్లు తెలిపిన ఎమ్మెల్యే ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే
ప్రజా గొంతుక /జులై 21/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

ఆషాడ బోనాలు పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపల్ పరిధిలో పలు వార్డులలోని దేవాలయాలలో అమ్మవార్లను దర్శించుకొని ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్,ఈ సందర్భంగా మాట్లాడుతూ.... వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.ఈ శుభ కార్యక్రమములో మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ సుష్మ మహేందర్ రెడ్డి , సీనియర్ నాయకులు గణేష్ గుప్తా , వెంకటేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి: ములుగు డిఎస్పి రవీందర్



అత్యవసరమైతే తప్ప ఇంట్లో నుండి బయటికి రావద్దు
ప్రజాగొంతుక న్యూస్ జిల్లా ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 21: వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా, ములుగు సబ్ డివిజన్ పరిధిలో కొన్ని గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయని తెలియజేయడం జరుగుతున్నది. 1.ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగల రాళ్లవాగు బ్రిడ్జి తెగిపోయినందున ఘనపూర్ వెళ్లేవారు అబ్బాపూర్ లేదా వెంకటాపురం మీదుగా వెళ్ళవలసి ఉంటుంది. బొగ్గుల వాగు మీదుగా జగ్గన్నగూడెం వెళ్లేవారు సర్వాపూర్ నుండి హై లెవెల్ బ్రిడ్జి గుండా అంకన్నగూడెం ద్వారా జగ్గన్నగూడెం వెళ్లగలరు. 2. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మోరాంచావాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున, గుర్రంపేట రోడ్డు తెగిపోయింది. కావున వీరు వెలుతుర్లపల్లి నుండి అప్పయ్య పల్లి, సీతారాంపురం, కొండాపూర్ వెళ్లే గ్రామ ప్రజలు వెళ్తుర్లపల్లి జంక్షన్ గుండా వయా ఘనపూర్ వెళ్ళాలి. బూర్గుపేట వెళ్లే వాళ్ళు పాలంపేట మీదుగా ఘనపూర్ వెళ్ళాలి. 4. లింగాపూర్ నుండి ఎన్ హెచ్ 163 గుండా జవహర్ నగర్ వెళ్లే దారిలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నందున, వీరు లింగాపూర్ నుండి వెంకటాపురం లేదా జంగాలపల్లి గుండా ఎన్ హెచ్ 163 వ రహదారికి చేరుకోవాలి.5. తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో చింతల నుండి ఎల్బాక రోడ్డు వద్ద వరద ఉధృతంగా ప్రవహిస్తు న్నందున వీరు నార్లాపూర్ నుండి మేడారం ద్వారా ఎల్బాక వెళ్ళగలరు. 6. కొత్తూరు లో లెవెల్ బ్రిడ్జి వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తు న్నందున వీరు వయా మేడారం గుండా రెడ్డిగూడెం వెళ్లగలరు.ములుగు సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సబ్ డివిజన్ పరిధిలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటకు రావద్దని, కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని, మత్స్యకారులు ఎవరూ కూడా చాపలు వేటకు వెళ్లరాదని తెలియజేయడం జరుగుతుంది.

## మంథనిలో భారీ వర్షానికి కూలిన ఇల్లు

అధైర్యపడవద్దు అన్ని విధాలుగా ఆదుకుంటా మంథని తాసిల్దార్
ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 21



మంథని మండలం మంథని మున్సిపాలిటీ పరిధి బోయినిపేట (తెనుగుగూడెం) లో కుమారి కుంట సమ్మక్క తండ్రి సమ్మయ్య ఇల్లు రాత్రి కురిసిన భారీ వర్షానికి పూర్తిగా కూలిపోయినది అని తెలిసిన వెంటనే తహశీల్దారు రాజయ్య వెంటనే స్పందించి వారి వద్దకు వచ్చి వివరాలు తెలుసుకుని, వారికి 25కిలోల బియ్యం మరియు ఒక వారం సరిపడా నిత్యావసర సరుకులు అందచేసి మీరు ఎలాంటి మానసికంగా అధైర్యపడవద్దు మీకు ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక సహాయం రావడానికి నివేదిక కలెక్టరు కు పంపిస్తామని ఆ కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చినారు. దీనితో అక్కడి స్థానికులు పోలు శివ, బయ్యా లింగయ్య లు సంఘటన జరిగిన వెంటనే స్పందించిన తహశీల్దారు, రాజయ్య కు, మరియు నాయబ్ తహశీల్దారు గిరి కి, మండల గిర్దావార్ త్రివేణి లకు మరియు రెవెన్యూ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపినారు.

## ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2003-2006 బి కం డిగ్రీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి డిగ్రీ కళాశాల లెక్చరర్స్ డాక్టర్. చంద్రమౌళి సార్ గారు, ఎన్ సి సి కెమిస్ట్రీ లెక్చరర్ చంద్రమేళి సార్ గారు, కామర్స్ లెక్చరర్ లింగారెడ్డి గారు , విజేందర్ రెడ్డి సార్ గారు, ప్రవీణ్ కుమార్ సార్ గార్లకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, లెక్చరర్ అప్పుడున్న పరిస్థితులను ఇప్పుడున్న పరిస్థితులను నెమరు వేసుకొని ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ స్నేహబంధాన్ని పెంచుకోవాలని అందరూ ఏ స్థాయిలో ఉన్న ఒకరినొకరు తోడ్పాటు అందించుకొని ఉండాలని పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1982 సంవత్సరంలో ఆదర్శ డిగ్రీ కళాశాల గా ఏర్పడి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని డిగ్రీ కళాశాలగా మార్చుకొని ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లుగా, లాయర్లుగా, ఉద్యమకారులుగా, విద్యావేత్తలుగా తయారుచేసి వివిధ రంగాల్లో వారు నైపుణ్యం సాధించుకుంటున్నారని జమ్మికుంట డిగ్రీ కళాశాల చరిత్ర పూర్వపరాలను లెక్చరర్లు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కొలువురు సురేష్, వడ్లూరి కిషోర్, మైనర్, కిరణ్, హజరత్ పాషా, జగన్, శ్రీకాంత్ తహేర, అలియాంజ్, అఖండేశ్వరి, అలువేని, నసీమా, రమ్యకృష్ణ లతోపాటు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు



## గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలన్ హనుమంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ నిజాంపేట్/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్..



గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరధిలోని రాజీవ్ గృహ కల్పలో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో %చీవీజ% అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారిని బెదిరించిన నకిలీ విలేకర్లపై చర్యలు తీసుకోవాలి.

డీజేఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొల శ్రీనివాస్.




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట: పట్టణంలో నకిలీ విలేకరులుగా చలామణి అవుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డీజేఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ తానాజీ నాయక్ కు డిజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులతో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీజేఎఫ్ నాయకులు మాట్లాడుతూ... శనివారం పట్టణంలోని బాలాజీ స్వీట్ హౌస్ లో నలుగురు వ్యక్తులు స్వీట్ హౌస్ యజమానిని విలేకరులమంటూ బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడ్డారన్నారు. షాప్ యజమానిని పదివేల రూపాయలు షాప్ యజమాని డిమాండ్ చేయడం ఇది సరైన చర్య కాదన్నారు. ఎవరైనా విలేకరులమంటూ బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని వ్యాపారస్తులను కోరారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డీజేఎఫ్ తరఫున కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుశనపెల్లి సతీష్, డీజేఎఫ్ మండల ప్రెసిడెంట్ రాంపల్లి మదుచారి, ప్రధాన కార్యదర్శి బైరం లింగన్న, నాయకులు మేడి భాను,ఎనుమల తిరుపతి,కట్ల శంకర్, తిరుపతి,రమేష్, సందీప్,చతరాజు శివ, శేఖర్, రాజు,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల కు ఇచ్చిన హామీల పై ప్రకటన చేయాలి

/గట్టు సుధాకర్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అద్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ఈనెల 23 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారుల హామీల పై స్పష్టమైన ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం.రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మండల అద్యక్షులు గట్టు సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల సమస్యలపై ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మల్లేశ్ బిక్షం చంద్రశేఖర్ క్రిష్ణ సాయి మల్లేశం లక్ష్మణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ దుర్గ మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు దంపతులు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా ఆదివారం క్వారీ దూర్గమాత అమ్మవారి బోనాల జాతరలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు డీసీసీ అధ్యక్షురాలు సురేఖ దుర్గామాత బోనాల జాతరలో పాల్గొన్ని, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసినారు అనంతరం మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు నియోజకవర్గం ప్రజల మీద ఉండాలని ఈ సంవత్సరం రైతులకు సకాలంలో వర్షాలు రావడం పాడిపంటలు బాగా పండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వాములవారి లింగోటం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరిజిల్లా,చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన గడ్డం కలమ్మ గుండె పోటుతో మరణించింది, వారి ఇంటికి వెళ్లి భర్త గడ్డం ధర్మయ్యను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 10,000 ఆర్థిక సహాయం అందజేశారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో కూడా పార్టీల కతీతంగా ఆపదలో ఉన్నవారికి ఎప్పుడు అండగా నిలించింది అన్నారు, ఇక ముందు కూడా పార్టీల కతీతంగా గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో ముందుంటుంది అని అన్నారు అనంతరం గత కొన్ని నెలల క్రితం ఆక్సిడెంట్ జరిగి కోలుకుంటున్న ఉప్పు రాములు, ఉప్పు సువర్ణ ను పరామర్శించారు, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాతరాజు నాగయ్య కు కాలు జారి పడిపోయి కోలుకుంటున్న విషయం తెలుసుకుని ఇంటికెళ్ళి పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బీమిడి ప్రదీప్ జీ గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ, దేవాలయ కమిటీ అధ్యక్షులు కుర్నాల వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్, మండల ప్రధానకార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చొప్పరి జనార్దన్, యూత్ అధ్యక్షులు ఢిల్లీ నాగరాజు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ నర్సింహా, మాజీ వార్డ్ సభ్యులు బాతరాజు జ్యోతి లింగస్వామి, మాజీ కోప్షన్ మెంబెర్ చేవెళ్లి వెంకటేష్, చొప్పరి శ్రీనివాస్, కోడెం గణేష్, మండల యూత్ లీడర్ రాచకొండ ప్రవీణ్, వనం మహేంద్రనాథ్, దర్నె ఉపేందర్ జీ, మాజీ దేవాలయ కమిటీ అధ్యక్షులు ఢిల్లీ జనార్దన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు తూర్పింటి ఎల్లయ్య, ఉపాధ్యక్షులు తూర్పింటి రమేష్, చేవెళ్లి మహేష్, బొగ్గుల యాదయ్య, చేగురి శెంకరయ్య, యూత్ లీడర్ చేగురి దేవేందర్, పల్చం శివ, పులిగిల్ల లింగస్వామి, పిట్టల రమేష్, పిట్టల రాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి ఆలయంలో ఘనంగా శాకాంబరి ఉత్సవం

సామూహికంగా భక్తులు శ్రీ లలితా సహస్రనామ పారాయణం

ప్రజగొంతుక న్యూస్/మంథని/జులై21



మంథని పట్టణంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఆదివారం అమ్మవారిని శాకంబరీ అమ్మవారిని అలంకరించారు. వ్యాస పూర్ణిమ, ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శాఖాంబరి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించిన్నట్లు ఆలయ పూజారి మారుపాక ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారిని అన్ని రకాల కూరగాయలతో దేదీప్యమానంగా అలంకరించిన తీరు భక్తులను ఆకట్టుకుంది. ఆలయంలో అమ్మవారికి ఉదయం 4 గంటలకు వేదోక్తంగా అభిషేకం, అర్చనలు, శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం చేశారు. శాకాంబరి దేవి మహత్యం : దేవి భాగవతంతో పాటు మార్కండేయ పురాణంలోని చండీ సప్తశతిలో శాకాంబరీ దేవి మహత్యము తెలువబడింది. పూర్వం వంద సంవత్సరాల కాలం భూమి పైన నీటి చుక్క కూడా లేకుండా పూర్తిగా అనావృష్టి సంభవిస్తుందని ఆ సమయంలో మునీశ్వరులు నన్ను స్తుతిస్తారని వారి కోరిక మేరకు నేను అయోనిజనై అవతరిస్తానని అమ్మవారు విన్నవించారు. నా శతనాయణాలతోచూస్తూ లోకాలను కాపాడుతానని అమ్మవారు తెలిపారు. అప్పుడు ప్రజలందరూ నన్ను శతాక్షి దేవిగా కీర్తిస్తారని అమ్మవారు తెలిపారు. ఆ తరువాత నా దేహం నుండి శాకములను పుట్టించి మళ్లీ వర్షాలు పడేంత వరకు ప్రజల ఆకలి తీర్చి ప్రాణాలను రక్షిస్తారని అమ్మవారు తెలిపారు. అందువల్లనేనేను శాకంబరీ దేవిగా ప్రసిద్ధి పొందుతానని అమ్మవారు తెలిపినట్లు పురాణాల్లో ఉంది. అందుకొరకే ఆషాడమాసం వ్యాస పూర్ణిమ రోజున శాకాంబరి దేవిగా ప్రజలకు దర్శనమిస్తానని ప్రజల కోరిక నెరవేరుస్తానని అమ్మవారి తెలిపినట్లు పురాణాల్లో చెప్పబడింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారుల సంక్షేమంపై చర్చించాలి.ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంపైనే ఉద్యమకారుల ఆశలు.పెద్దపెల్లి పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఈనెల 23 నుంచి జరగబోయే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమంపై చర్చించి ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ రాక తొలి , మలిదశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు అందరికీ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలాన్ని అందరికీ వర్తింపచేయాలనికేవలం ఎఫ్ఐఆర్ ఉన్న వాళ్ళకి కాకుండా ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపి నష్టపోయిన ఉద్యమకారులను కూడా గుర్తించి అందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రం వస్తేనే మన నీళ్లు , నిధులు , నియామకాలు మనకు వస్తాయని తమ జీవితాలను త్యాగం చేసి ఉద్యమంలో 13 ఏళ్లు అన్ని పక్కన పెట్టి కేవలం తెలంగాణ రాష్ట్రం కోసమే పని చేశామని అన్ని రకాలుగా నష్టపోయి జీవితాలే భారంగా ఉద్యమకారులు అందరు బతుకుతున్నారని వారి బ్రతుకులు చూసిన ఎసిసి అగ్ర నాయకురాలు సోనియా గాంధీ మేనిఫెస్టోలో ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి భూమి , పెన్షన్ ఇస్తామని చెప్పడం హర్షణీయమని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు , పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నాయకత్వంలో ఈ ప్రాంత ఉద్యమకారులు అందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలిపారు. శాసనసభ , పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఉద్యమకారులంతా అండగా నిలబడి గెలిపించారని అన్నారు. ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక కమిటీ వేసి ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ,సీఎం రేవంత్ రెడ్డి మీదనే ఉద్యమకారులు అందరూ ఆశలు పెట్టుకున్నారని వెంటనే ప్రభుత్వం ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని అసెంబ్లీలో ఉద్యమకారుల గురించి మాట్లాడులని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం , పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల గట్టయ్య , జిల్లా మహిళ అధ్యక్షురాలు దుబ్బేటి చంద్రకళ , ఉపాధ్యక్షులు మంద భాస్కర్ , కార్యదర్శి కళాధర్ రెడ్డి , శారద , లక్ష్మీ , భారతి , చంటి , నరసక్క , రౌతు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి బోనాలు సమర్పించిన భక్తులు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానము యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామము నందు 19వ బోనాల ఉత్సవంలో భాగంగా రెండవ రోజు చండీ హెూమము ఘనంగా నిర్వహించడం జరిగినది. అనంతరము దేవాలయ కార్యనిర్వహణాధికారి మరియు ఉత్సవ కమిటీ సభ్యులు దేవస్థానం తరపున మంగళ. వాయిద్యాలచే అమ్మవారి కి బోనాలు సమర్పించడం జరిగినది. తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించడం జరిగినది.స్థానిక భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులందరికీ కామిరిశెట్టి విజయ్ కుమార్ అన్నదానం కార్యక్రమం నిర్వహించినారు. సాయంత్రం గ్రామ సేవ రథోత్సవము వివిధ కళాకారులచే ఘనంగా నిర్వహించునని కార్యనిర్వహణాధికారి ఎస్ మోహన్ బాబు తెలియపరిచినారు ఇట్టి కార్యక్రమం నందు దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు చిలుకూరి మల్లారెడ్డి బుర్ర స్వామి గౌడ్ ముదిగొండ రమేష్ గుండు శ్రీహరి గౌడ్ చిట్టంపల్లి జంగయ్య ఈడ్దులవిజయ్ గంగాధర్ గణేష్ అత్తాపురం అంజిరెడ్డి ఇలువర్తి రవీందర్ కంచర్ల ప్రవీణ్ రెడ్డి బాలగోని శ్రీకాంత్ మరియు నాయకులు పబ్బు రాజు గౌడ్ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి తాడూరి వెంకటరెడ్డి ఎలువర్తి యాదగిరి చిట్టంపల్లి శ్రీనివాస్ ఓం ప్రకాష్ దాతలు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



# మాయమాటలతో మభ్యపెడుతున్న కాంట్రాక్టర్ గద్దల కిరణ్....

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు







మధిరమత్స్య సహకార సంఘ సభ్యులను మాయమాటలతో మభ్యపెడుతున్న అధ్యక్షుడైన కాంట్రాక్టర్ పులిపాటి సుబ్బారావు కహాని నమ్మవద్దు అని గట్టి గుండె రవి ( చంటి) ప) రెడపంగి యేసు సగ్గుర్తి ప్రభాకర్ గద్దల కిరణ్ దుబాసి యేసు కోరుచున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మధిర పెద్ద చెరువుకు నీరు చేరి చెరువులోని చేపలు పొలాల్లోకి పోతున్నాయి అందువలన చెరువుపై ఆధారపడిన సభ్యులు ఆందోళన చెందుతున్నారు అనే మాటలు ఆ వాస్తవం దీని వెనుక ఉన్న వాస్తవాన్ని గ్రహించాలి. గత కొన్ని సంవత్సరాల నుండి తానేదో సంఘ సభ్యులకు మేలు చేస్తున్నారని బూటకం మాటలు చెబుతూ మార్కెట్ రేటు కు గిట్టుబాటు ధర కన్నా అతి తక్కువ రేటుతో సభ్యులను మోసం చేస్తున్న అధ్యక్షుడు కాంట్రాక్టర్ జేబులు నింపుకొనుచుండగా వాస్తవాన్ని తెలుసుకున్న మత్స్యకారులు సరైన మార్కెట్ రేటు కు విక్రయించాలని పలుమార్లు అధికారులను కలిసి అమాయకులైన మత్స్యకారుల హక్కుల కొరకు నిరంతరం పోరాటం చేస్తున్నది ఎవరు? అట్టి వారిపై నిందలు మోపడం మానుకోవాలి అధ్యక్షుడు కేజీకి 45 రూపాయలు నిర్ణయిస్తూ మాకు పలుమార్లు రాయబారం పంపిన సుబ్బారావు మీరు ఇచ్చే రేటు కనీసం ఒక పాల ప్యాకెట్ వస్తుందా! మన పక్కన ఉన్న కలకోటలో ఒక కేజీకి 72 రూపాయలు ఏ ఖర్చు లేకుండా ఇస్తున్న నీవు మన మధిర పెద్ద చెరువులో పట్టే చేపలకు 45 రూపాయల నిర్ణయించడం ఇది న్యాయమా? చెరువులోని చాప పిల్లలను నీవు పోసావా! లేక ప్రభుత్వం పోస్తుందా! ప్రభుత్వం పల్లెకారుల అభివృద్ధి కాంక్షిస్తూ ప్రభుత్వం ఇచ్చే ఉచిత వనరులను మింగేది ఎవరు? ఎవరిపై ఎవరు చర్య తీసుకోవాలి? మత్స్యకారులైన ఐదుగురు చేపలు పట్టనీయకుండా అడ్డుపడుతున్నారని చెబుతూ నీవు ఎస్సీ కులములవారాలమైన మమ్ములను కులం పేరుతో అవమానపరచుతూ మాలో మాకు గొడవలు పెడుతూ లెక్కల్లో టక్కరి చేస్తూ అరచేతుల వైకుంఠం చూపిస్తున్న సుబ్బారావు నీ ఎత్తులు ఇక సాగవు ఎంతకాలం సభ్యులను మోసం చేస్తావు మా ఐదుగురిపై సోషల్ మీడియాలో ఆ వాస్త ప్రకటనలు చేయడం కాదు మన మధిర పెద్ద చెరువులోనే మత్స్య సహకార సంఘ సభ్యులు 400 మందిర అంటూ తప్పుడు ప్రకటన చేస్తావా! మధిర పెద్ద చెరువులోనే సభ్యులు 223 మంది మాత్రమే కనీసం అదైనా నీకు తెలుసా! ఎవరు సంఘ సభ్యుల కోసం పనిచేస్తున్నారో మాతో ముఖాముఖిగా సోషల్ మీడియా సాక్షిగా కూర్చుందామా! రా! తెలుసుకుందాం! న్యాయమైన మా పోరాటం నీ ఉడత ఊపులకు భయపడం న్యాయం! ధర్మం! మా పక్కన ఉంది ఇంకా ఎంతోకాలం నీవు సభ్యులను మభ్యపెట్టలేవు.

## మాదిగ శతాధిక వృద్ధురాలికి కన్నీటి ఘన నివాళులు.



నివాళులు అర్పించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, ములుగు జిల్లా నాయకులు.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 21: తాడ్వాయి మండలం,కాటాపూర్ గ్రామంలో,ఎం ఆర్ పి ఎస్ మొదటి తరం నాయకుడు లంజపెల్లి నర్సయ్య మాదిగ, మాజీ సర్పంచ్ కటాపూర్ మాతృమూర్తి లంజపెల్లి వెంకటమ్మ గారు (103) సం.లు వృద్దాప్యంలోమృతి చెందినారు. అవ్వ వెంకటవ్వ మృతదేహానికి నివాళులు అర్పిస్తూ,లంజపల్లి నర్సయ్య మాదిగ వారి నలుగురి అన్న దమ్ముల కుటుంబాలను ఓదార్చిన వారిలో,దళిత రత్న అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘంల ఎం ఈ ఎఫ్, ములుగు జిల్లా సమన్వయ కర్త నెమలి నర్సయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్, మొదటి తరం దండోరా నాయకులు జన్ను రవిమాదిగ,చంటి భద్రయ్య మాదిగ,మహాజన సోషలిస్టు రాజ్యాధికార ఉద్యమాల వ్యవస్థాపక అధ్యక్షులు,మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ కార్యకర్త వావిలాల స్వామీ మాదిగ,మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి), ములుగు జిల్లా, ములుగు, వెంకటపూర్ (రామప్ప) కార్యదర్శి,కడపాక శ్యామ్ మాదిగ,మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎం ఈ ఎఫ్) ,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విభాగం, జిల్లా ఇంచార్జ్ లంజపల్లి రాము మాదిగ, మాజీ ఎమ్మార్పీఎస్, కాసిందేవిపేట గ్రామ కమిటీ అధ్యక్షులు, కవ్వంపల్లి అనిల్ కుమార్ మాదిగ,మహాజన సోషలిస్టు పార్టీ కన్నాయిగూడెం మండల అధ్యక్షులు,పరికి మహేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్,ఏటూర్ నాగారం మండల అధ్యక్షులు, పడిదల సతీష్ మాదిగ,గ్రామ పెద్దలు లంజపల్లి సత్యం మాదిగ, పుల్లూరి రామయ్య మాదిగ, గ్రామస్తులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు




ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మండలంలోని దుమ్ముగూడెం శ్రీ దత్త శేష సాయి బాబా వారి ఆలయంలో, లక్ష్మీనగరంలోని సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం ఐదున్నర గంటల నుంచి బాబా వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మేలుకొలుపు, కాగడ హారతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు సాయిబాబా వారికి 108 కళశాలతో పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసములతో విశేష అభిషేక కార్యక్రమాలు నిర్వహించి బాబా వారికి నూతన పట్టు వస్త్రాలతో అలంకరణ, అష్టోత్తర శతనామావళి, కుంకుమ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి మధ్యాహ్నం 12 గంటలకు అన్నప్రసాద నివేదన, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సాయిబాబా ఆలయ అధ్యక్షుడు వి టీ వి రమణారావు, కెల్ల శేఖర్, ఆలయ అర్చకులు ఆరుట్ల రాజగోపాలచార్యులు, భీష్మచార్యులు, గుడ్ల త్రివేణి, సిరపు అప్పల రెడ్డి, పిలక నరేంద్ర రెడ్డి, శ్యామలాదేవి, అలివేలు, రవణమ్మ, భావన, అనసూయ, భక్తులు పాల్గొన్నారు.

## హరిజన, గిరిజన గ్రామాలలో నృసింహ సేవావాహిని సేవలు

డాక్టర్ కృష్ణ చైతన్య స్వామిని సత్కరించిన గ్రామస్తులు, శిష్యులు



శ్రీనృసింహ భక్తకుటుంబం ఆధ్వర్యంలో వ్యాస పౌర్ణమిని పురస్కరించుకొని గో గోవింద కల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమంలో అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగినది. ఆశ్రమ నిర్వాహకులు నృసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు విశ్వగురు వరల్డ్ రికార్డు గ్రహీత డా. కృష్ణ చైతన్య స్వామిని అత్యంత భక్తి శ్రద్ధలతో శిష్యులు సత్కరించడం జరిగినది. అలానే మన్యంలో వారు చేసిన సేవలకు కృతజ్ఞతగా హరిజన గిరిజన పల్లెల్లో ఈరోజు తమ గురుదేవులుగా పేదోళ్ల పెద్దకొడుకుగా తలచే చైతన్య స్వామి కి పాదపూజలు చేసి పరవశించిపోయారు శిష్యులు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గురు సేవలో తరిస్తున్న ఈమన్యం బిడ్డలు ఎందరికో ఆదర్శం.ఈరోజు దుమ్ముగూడెం మండలం కొత్తదుమ్ముగూడెం గ్రామానికి చెందిన శిష్యుల కోరిక మేరకు ఆగ్రామానికి వెళ్ళినప్పుడు చైతన్య స్వామికి ఓపేద తల్లి దీన స్థితిని చెప్పారు ఆఊరి భక్తులు, రెక్కాడితే డొక్కాడని ఆ నిరుపేద కుటుంబం కనీసం తినడానికి తిండి కట్టుకోవడానికి సరైన వస్త్రాలు లేక అల్లాడుతున్నారని తెలిపారు భక్తులు, తల్లికి పెరాలిసిస్ తండ్రికి అనారోగ్యం , పాప వికలాంగురాలు ఆతల్లి బాగున్నప్పుడు కుటుంబంలో అందరూ పట్టెడన్నం తినేవారు కానీ ఇప్పుడు పస్తులుంటున్న రోజులు ఎన్నో ఆపాప కు వచ్చే పెన్షన్ తోనే కుటుంబం గడవాలి కనీసం ఒక్కపూట భోజనానికే అల్లాడుతున్నారని తెలిసి జడివానను సైతం లెక్కచేయక వారి ఇంటికి వెళ్ళి తక్షణ సహాయం గా 25 కేజీల బియ్యం వారానికి సరిపడా కూరగాయలు,రెండువేలరూపాయలు నగదును వారికి అందించి మీఇంటి పెద్దకొడుకుగా నృసింహ సేవా వాహిని ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.నేటి నుండి ఏనాడు పస్తులు ఉండే రోజులు రావని ప్రతినిత్యం నృసింహ భక్త కుటుంబం సహకారం ఉంటుందని అన్నారు. ఎడతెరపి లేని ఈ జడివానలో ఆకటితో అల్లాడుతున్న మాకు సహకారం అందించిన చైతన్య స్వామి కి వారి బృందానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఆపేద బిడ్డలు.నిజంగా మన్యంలో ఎంతో మందికి సేవలందిస్తూ అందరూ సమానమే నని రామానుజ తాత్వాన్ని లోకానికి చెపుతున్న ఈపంతులయ్య ఎందరికో ఆదర్శం.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి
ఎప్పుడూ జనం మధ్యలో ఉండే నాయకుడు దామన్న.
రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి.
సూర్యాపేట ప్రజలు అంటే ఏనలేని ప్రేమ, చెప్పింది చేస్తాడు
కక్కిరేణి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రజల సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నామని

మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.ఆదివారం సూర్యాపేట పట్టణంలో మార్నింగ్ వాక్ కార్యక్రమం లో భాగంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్న 44వవార్డు కొత్త బస్టాండ్ వద్ద 5 లక్షల వ్యయం తో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ కాలువను పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలోని ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు మార్నింగ్ వాక్ కార్యాక్రమాన్ని చేపట్టానని,ప్రజలకు చేరువగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతున్నదని న్నారు. స్థానికులతో కలియ తిరిగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడం కాకుండా అక్కడికక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి మాట్లాడుచూ గతంలో నాయకులు ఎన్నికల సమయంలోనే పట్టణాలకు వస్తే దామన్న మాత్రం నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల సాధనకు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలను అర్హులకు అందించడమే లక్ష్యంగా దామన్న పని చేస్తున్నాడని అన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్థానిక కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుచూ కోరిన వెంటనే తన వార్డులో ఉన్న డ్రైనేజీ కాల్వ కట్టించి స్లాబ్ వేపించి 4 సంవత్సరాలనుండి ఉన్న సమస్య ను పరిష్కరించి నందుకు ప్రజల తరుపున దామన్న కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, కౌన్సిలర్ లు బైరు, శైలేందర్, కుంభ%శీ% రాజేందర్, ఆనంతుల యాదగిరి,సిరివెళ్ల శభరీ నాథ్, తదితరులు పాల్గొన్నారు

# వరద పరిస్థితుల దృష్ట్యా, ములుగు జిల్లాకు ప్రత్యేక హెలి క్యాప్టర్ ను ఏర్పాటు చేయాలి: సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జులై 21:ములుగు మండలంలోని, సర్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని, బొగ్గుల వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో, వాగు అవతల ఉన్నా జగ్గన్నగూడెం, గొట్టె కోయగూడెం గ్రామ గిరిజనులు, ఇప్పటి నుండి మూడు నెలలు పాటు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటారని, వారికీ మౌళిక సదు పాయాలు కల్పించాలని కలెక్టర్ గారికి, సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈమెరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో, బొగ్గుల వాగును సందర్శించడం జరిగింది. ఈసందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మూడు నెలలు పాటు బొగ్గుల వాగు వస్తుందని అన్నారు.. ఈ వాగు ములుగు నియోజకవర్గం లోని కొత్తగూడెం, గంగారం మండలాల నుండి వస్తుందని అన్నారు. గత 10 సంవత్సరాల క్రితం జగ్గన్నగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు అక్క, చెల్లెలు ఇదే సమయం లో బొగ్గుల వాగు దాటే క్రమంలో కొట్టుకు పోవడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పోలీస్, రెవిన్యూ, గ్రామ పంచాయతీ వారు, వాగు నుండి పోకుండా, గేట్లు పెట్టడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ, ఇద్దరు రిస్క్ టీం మెంబెర్స్ ను ఏర్పాటు చేయాలనీ రవిగౌడ్, కలెక్టర్ గారిని కోరారు. అలాగే వైద్య సేవల కోసం ఒక ఏఎన్ఎం, ను ప్రత్యేకంగా నియమించాలని అన్నారు. అలాగే మూడు నెలలకు సరిపడా బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు ముందుగానే జగ్గన్నగూడెం సేల్స్ డిపో కు పంపించాలని అన్నారు. ములుగు జిల్లాలో ప్రత్యేక పరిస్థితులదృష్ట్యా ఒక హెలికాప్టర్ తక్షణమే ఏర్పాటు చేసి, ప్రజల ప్రాణాలు కాపాడాలని రవిగౌడ్ మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో కూడా ఇప్పటికే పోలీస్, ఆరోగ్య శాఖ, రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో వర్షాలు ఎక్కువ గా పడుతున్నందున ఎవరు చెరువుల కాడికి పోవద్దని,కరంట్ స్తంబాలు ముట్టు కోవద్దని ప్రచారం కూడా చేయడం జరిగిందని రవిగౌడ్ అన్నారు.

# ది అపరాలు అండ్ దాల్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నిక అధ్యక్షులుగా దేవరశెట్టి రవి శంకర్ కార్యదర్శిగా చల్లా వెంకన్న



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ది అపరాలు అండ్ దాల్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నికైంది. అధ్యక్షులుగా దేవరశెట్టి రవిశంకర్, కార్యదర్శిగా చల్లా వెంకన్న, కోశాధికరిగా పైడిమర్రి రమేష్ లను ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అసోషియేషన్ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అసోషియేషన్ అభివృద్ధితో పాటు వ్యాపారంలో కలిగే అంతరాయలను,ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందు కృషి చేస్తానని అసోషియేషన్ నూతన అధ్యక్షులు దేవరశెట్టి రవిశంకర్ తెలియజేశారు.

# ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న ఆత్మకూర్ టి జే యు సభ్యులు



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో టీ జే యూ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో సుమంత్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆత్మకూరు మండల టీ జే యూ సభ్యులు కంటి పరీక్షలు చేయించుకున్నారు .ఈ సందర్భంగా టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ కంటి వైద్య నిపుణులు కండ్లను పరీక్షించి మందులు , అద్దాలు ఇచ్చారని తెలిపారు . ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన టీ జే యూ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబాకి , సుమంత్ కంటి హాస్పిటల్ యాజమాన్యానికి ఆత్మకూరు మండల కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల మహిళా కార్యవర్గ సభ్యురాలు దంతూరి సుమలత గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# జాకారం,గట్టమ్మ మధ్యలో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను,వరుద ఉధృతిని పరిశీలించిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జులై 21: ములుగు మండలంలోని, జాకారం గట్టమ్మ దేవాలయం మధ్యలో, నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను , అక్కడి వరుద ఉధృతిని పరిశీలించిన మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత 3 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాతీయ రహదారి పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని, ప్రజలకు రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ములుగు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఉన్నందున ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు ఎవ్వరూ రావద్దని, ముఖ్యంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కావున ఎవ్వరూ కూడా చాపల వేటకు వెళ్లవద్దని, జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై, లోతట్టు ప్రాంతాల లో ఉన్న ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి వర్యులు సీతక్క సూచించారు.

# ఆర్టీసీ బస్టాండ్ లో సైబర్ నేరాల గురించి అవగాహన



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

ఈరోజు జమ్మికుంట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులను ఉద్దేశించి జమ్మికుంట పట్టణ సిఐ గారు ప్రయాణికులు ఎల్లవేళలా ఆజాగ్రత్తగా ఉండకుండా జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరాలకు గురి కాకుండా అలాగే చైన్ స్నాచర్ల బారిన పడకుండా ,అలాగే మాయమాటలు చెప్పి బ్యాగులు దొంగతనాల చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తగు సూచనలు చెప్పినారు.

# సాయి బాబా మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)



ఆత్మకూర్ మండల కేంద్రంలో గురుపౌర్ణమి నీ పురస్కరించుకొని శ్రీ సాయి బాబా మందిరంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారువేకువ జామున సాయిబాబా ను పంచామృతాలతో అభిషేకాలు, అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేసిన స్థానిక పూజారి చంద్ర శేఖర్ శాస్త్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో గురువుకు ప్రముఖ స్థానం ఉంది గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం ఇవ్వడం సంప్రదాయంలో భాగంగా వస్తోంది. గురువును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరునిగా పూజించడమనేది ఆనవాయితీగా వస్తోంది అజ్ఞానం అనే అంధకారాన్ని పోగొట్టి విజ్ఞాన జ్యోతులు వెలిగించే వ్యక్తే గురువు అని ఆషాఢమాసంలో వచ్చే పౌర్ణమిని గురుపౌర్ణమిగా నిర్వహించడం మన దేశంలో ఆచారం, వేదాలు రచించిన వ్యాసుడు జన్మించిన రోజుగా భావిస్తారు అని భక్తులకు ప్రబోధించారుఅనంతరం దర్శించుకున్న భక్తులకు తీగల నరేందర్ రెడ్డి అనూష దంపతులు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

# గురువు సత్కరించిన రామలింగేశ్వర నాట్య కళా మండలి సభ్యులు



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి(ఆత్మకూర్ ఎం)

ఆత్మకూర్ మండల కేంద్రంలో ఈరోజు గురు పౌర్ణమి పురస్కరించుకొని మా గురువులైన వెంకటరమణ మరియు పరకాల నరసయ్య సార్ ను శ్రీ రామలింగేశ్వర నాట్య కళా మండలి సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామలింగేశ్వర నాట్య కళామండలి అధ్యక్షులు పైళ్ల దామోదర్ రెడ్డి రామలింగేశ్వర ఆలయ చైర్మన్ గుండె గాని ఐలయ్య గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య సార్ ,, రాచమల్ల సత్తయ్య , మాదా రవి , నరసింహ చారి , రంగ సత్యనారాయణ మరియు నాతి రాజు పాల్గొనడం జరిగింది.

# అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు.రాజు వర్మ,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంసెల్ఫీల కోసం అధికంగా ప్రవహించే వాగులు,వంకలు,చెరువులు,నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దు జిల్లాలో భారీ వర్షాల కారణంగా వాగులు,వంకలు,నదుల వద్ద ప్రవాహం అధికంగా ఉందని,ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని చర్ల ఎస్ హెచ్ ఓ రాజు వర్మ ఒక ప్రకటనను విడుదల చేశారు.జలాశయాలు,చెరువులు,వాగుల వద్దకు సెల్ఫీలు దిగడానికి, చేపలు పట్టడానికి ఎవరు వెళ్ళకూడదని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నించి ప్రమాదాలబారిన పడవద్దు అనిసూచించారు.సరదాల కోసంపిల్లలు,యువకులు ఫోటోల కోసం,ఈతలు కొట్టడానికి వెళ్ళకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.విపత్కర సమయాల్లో డయల్ 100కు ఫోన్ చేసి తక్షణమే పోలీసువారి సహాయం పొందాలని తెలియజేసారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుందని,లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చర్ల మండల ప్రజలందరూ పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్ర మత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

## ఏమైనా సంఘటనలు జరిగితే రక్షణ చర్యలు చేపట్టేందుకు వీలుగా వెంటనే సమాచారం ఇవ్వండి.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జూలై 21: ములుగు జిల్లాలో గత మూడు రోజులు గా నిరంత రాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, అధికారులు అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మండల ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ, ఎంపి ఓ లతో గూగుల్ మిట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, భారీవర్షాల పై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అప్రమత్తంగా ఉండాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా తరలించాలని కలెక్టర్ సూచించారు.వరదల నేపథ్యంలో పునరావాస కేంద్రం అన్ని ఏర్పాటు చేసి, ప్రజలను తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని కలెక్టర్ అధికారుల ను సూచించారు.గోదావరికి ఎగువనున్న నుండి వచ్చే వరదకు వాగులు, వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తహశీల్దార్ లు, ఎంపిడివో లు తమ మండల పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయ మయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి, ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డ్ లు పెట్టాలన్నారు.అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతతో రోడ్లు తెగిపోయిన, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి, ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రెండు దిక్కులా బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, ట్రెడ్ మరే ఇతర పరికరాలు ఏర్పాటు చేసి, ప్రమాదాల భారీన పడకుండా చూడాలన్నారు.వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉంటుదని కాబట్టి రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా, రెవెన్యూ అధికారులు విద్యుత్, ఆర్ %ಆ% బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకో వాల్సిందిగా ఆదేశించారు.జిల్లాలోని చెరువులు,కుంటలు, ప్రోజెక్ట్ లలోని నీటి మట్టాలను ఎప్పటి కప్పుడు గమనిస్తూ, ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అలాగే గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీ లు సైతం తమ పరిధి లోని చెరువుల నీటి మట్టాలను గమనిస్తూ,ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజల అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించి, క్లోరినేషన్ చర్యలు చేప ట్టాలన్నారు.డీపీఓ పారిశుద్ధ్య కార్యక్రమా లను పర్యవేక్షించి, అప్డేట్ చేయాలని ఆదేశించారు. గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఐకేపీ సీసీలు, క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి జ్వరాలు, డెంగ్యూ, ఇతర కేసులను గుర్తించి తక్షణమే జాగ్రత్తలు తీసుకుని వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సిఫారసు చేయాలన్నారు.నీటిపారుదల శాఖ సిబ్బంది, ఏఈ లు, వారి, వారి పరిధిలోని చెరువులను తనిఖీ చేయాలనీ, సందర్శించిన ఫోటోలను సమర్పించాలని, ఏదైనా అత్యవసర మరమ్మతులు అవసరమైతే వెంటనే చేపట్టి పూర్తి చేయాలనీ. ఈ ఈ, ల ద్వారా నివేదికలను సమర్పించాలన్నారు.గోదావరి వరద నీటి మట్టం పెరుగుతోందని, ఈ వరద వల్ల ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారుల గుర్తించి, సమాచారం ప్రజలకు చేర వేయాలి. ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రాంతాల ప్రజలు ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలించాలి.జిల్లా వైద్యాధికారి, సిబ్బంది, ఇతర ప్రోగ్రామ్ వైద్యులు గ్రామాలను సందర్శించి, గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య కార్య కలాపాలను పరిశీలించి, గర్భిణీలను గుర్తించి, వైద్య సేవలకు ఆసుపత్రులకు తరలించాలి. జ్వరాలు, డెంగ్యూ కేసులను గుర్తించి వైద్య సేవలు అందించాలి.వర్షాలు , పారిశుద్ధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 3 రోజులు మరింత క్లిష్ట మైనందున అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలనీ. ఏదైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలని ఆదేశించారు.

# భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద 43 అడుగులకు చేరిన గోదావరి ప్రవాహం మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ లో భారీ వర్షాలకు దిగువకు భారీగా చేరుతున్న వరద నీరు.సీతమ్మతల్లి నారచీరల ప్రాంతం సందర్శన నిలిపివేత మరో మూడు రోజుల వరకూ భద్రాచలం వద్ద గోదావరికి వరద ప్రవాహం పెరిగే సూచన కేంద్ర జలవనరుల సంఘం సూచనభారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తమైన భద్రాద్రికొత్తగూడెం జిల్లా యంత్రాంగం ప్రమాదకర స్థాయికి గోదావరి ప్రవాహం తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్ష భద్రాచలం వద్ద గోదావరి మొదటి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు. 06:51గం నీటి ప్రవాహం 43 అడుగుల స్థాయికి చేరుకోవడం తో లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



గోపాల్ పేట:- మండల కేంద్రంలో రాంనగర్ కాలనీ కి చెందిన ఎర్రనాగుల రాజు హైదరాబాదు లో ఆర్టీసీ డ్రైవర్ గా నిధులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు వీరికి ముగ్గరు సంతానం గత ఆరు నెలలుగా పక్షవాతంతో బాధపడుతూ శనివారం ఉదయం ఆరు గంటల సమయంలో మరణించాడు విషయం తెలుసుకున్న గోపాల్ పేట కూ చెందిన కర్రోల్ల భాస్కర్ ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం వారికి ఆర్థిక సహాయంగా ఐదు వేల రూపాయలు అందజేసి వారికి మనో ధర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో కర్రోళ్ళ స్వప్న భాస్కర్ రాజేష్ గౌడ్ ఓంకర్ బైండ్ల భాస్కర్ గిరిబాబు ఎం.డి బాబు ప్రకాశ్ కాలనీ వాసులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యం చేస్తాను





- డాక్టర్ సతీష్ చందర్ గ్యాస్ట్రో లివర్ వైద్య నిపుణులు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల టౌన్: మంచిర్యాల మరియు పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో "సతీష్ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ " మంచిర్యాలలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మరియు డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతొ కలిసి ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. సతీష్ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ సతీష్ చందర్ మాట్లాడుతూ..పేదప్రజలు వైద్యం కోసం హైదరాబాద్, వరంగల్ వంటి మహానగరాలకు వెళ్లకుండా ఇప్పుడు మంచిర్యాలలో అతి తక్కువ ఖర్చుతో వైద్యం చేయించుకొనుటకు వీలు కల్పిస్తానని ఆయన అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన (ఏఐజి) ఆల్ ఇండియా గ్యాస్ట్రో ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైదరాబాద్ లోని డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ప్రియ శిష్యుడుగా వైద్యంలో మూడు సంవత్సరముల అనుభవం గడించిన డాక్టర్ సతీష్ చందర్ ఇప్పుడు మంచిర్యాల మరియు మంచిర్యాల పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండడంతో హైదరాబాద్ ఏఐజి లోకి వెళ్లేవారు, వెళ్లకుండా మంచిర్యాలలో వైద్యం చేసుకోవడం సులువు అవుతుందని పలువురు గ్యాస్ట్రో, లివర్ వ్యాధిగ్రస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# సాయిబాబా దేవాలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:



మండల కేంద్రంలో కొలువైన శిరిడి సాయిబాబా మందిరంలో గురు పూర్ణిమ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఆదివారం ఉదయం 5 గంటల నుండి నగర సంకీర్తనతో ప్రారంభమై రాత్రి 7 గంటల వరకు పల్లకి సేవతో ఘనంగా నిర్వహించారు,అనంతరం మహాభిషేకం,తులసి పూజ, గోపూజ ,శ్రీ సాయి వ్రతం ,అగ్ని ప్రతిష్టాపన, నారాయణ సేవ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, సాయంత్రము ,సాయి కోలాట బృందం చే కోలాట ప్రదర్శన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయి భజనలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయం ట్రస్టు అధ్యక్ష కార్యదర్శులు పానుగంటి లక్ష్మీనరసింహ ,కాయితి పర్వత్ రెడ్డి ,ఎలకుర్తి కొండయ్య, వెలకుర్తి వేణుగోపాల్ ,గాదె మనోహర్,,కాసం రామస్వామి, హనుమాన్ కేశవులు, మురళి చారి ,వంగాల శేఖర్ రెడ్డి, మాధవ గౌడ్ ,ఎలకుర్తి రమేష్, శేఖర్ చారి ,గాదె రాజు, తుమ్మల మాధవరెడ్డి మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు,అనంతరం మాచారం గ్రామ భజన బృందం చే భక్తి గీతాలు ఆలపించారు, గువ్వలోనిపల్లి మహిళా సాయి కోలాటం బృందం నిర్వహించి కోలాట నాట్యాలు భక్తులను అలరించాయి ,పూజారులు ఆదిత్య పాండే ,మృత్యుంజయ పాండే, అమిత్ పాండే,పూజా నిర్వహించారు,

# పెద్దవాగు ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి తుమ్మల



ప్రజా గొంతుక జూలై 21 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వరావుపేట మండల పరిధిలో పెద్దవాగు ప్రాజెక్టును ఆదివారం నాడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా కలెక్టర్ జితీష్ వి పటేల్ తో కలిసి పరిశీలించారు. పెద్దవాగు ప్రాజెక్టుకు గండిపడడం వల్ల జరిగిన నష్టం పై సంబంధిత అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు.అనంతరం వరద బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందని,ఎవరు కూడా అధైర్య పడద్దనీ మంత్రి భరోసా ఇచ్చారు.ఇల్లు కోల్పోయిన వారికి తక్షణమే సహాయం అందించాలని ఆదేశించారు.మరమ్మత్తు పనులపై అధికారులతో సమీక్షించారు పెదవాగు ప్రాజెక్ట్ కు గండిపడడానికి అధికారుల నిర్లక్ష్యం కారణమంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.పెదవాగు ప్రాజెక్ట్ ఆనకట్ట తెగడం వల్ల రైతులకు అపార నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.పెద్దవాగు ప్రాజెక్టు వరద వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు.1989లో ప్రాజెక్ట్ ఆనకట్ట తెగిందని అప్పుడు ఈ ప్రాజెక్టు ఉమ్మడి రాష్ట్ర ప్రాజెక్టు అని చెప్పారు.గత ప్రభుత్వల కో ఆర్డినేషన్ లేదని విమర్శించారు.ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడంలో అధికారుల నిర్లక్ష్యం తేలిందని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్,జిల్లా ఎస్పీ వి రోహిత్ రాజ్ జిల్లా అధికారుల బృందం పాల్గొన్నారు.

# మాజీ ఎంపిటిసిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

ప్రజాగొంతుక న్యూస్ //భీమదేవరపల్లి



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తాఫాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపిటిసి తాళ్ల నారాయణ నాలుగు రోజుల క్రితం తాటిచెట్టు పైనుండి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. కాగా హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ఆదివారం కాంగ్రెస్ నేతలు పరామర్శించారు. మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ గాయవడ్డ నారాయణతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని చెప్పాడు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు గజ్జెల రమేష్, నేతుల మోహన్ జక్కుల అనిల్, నేతుల కుమార్, దానరి లక్ష్మీవతి, విష్ణు తదితరులు ఉన్నారు.

# జన్మదినలకు ఆదేశాలు జారిచేసి ఆర్థిక సహాయచేసే

## మంత్రి దళితుని ఇళ్ళుకూలితే ఆదేశాలు జరిచేయ్యారా....



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//వెంకటాపురం

కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో భారతీయ జనతాపార్టీ రాష్టనాయకులు కిసాన్ మోర్చా ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జాడి రామరాజు నేత మాట్లాడుతూ గతం వారం నుండి కురస్తున్న వర్షాలకుములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లోని గుర్రెవుల గ్రామపంచాయతీకి చెందిన దళిత సామజిక వర్గానికి చెందిన వాసంపల్లి నర్సింగరావు ఇల్లు గత వారం నుండి కురుస్తున్న వర్షాలకు కూలిపోతే ఇంతవరకు మంత్రి ప్రజా ప్రతినిధులకు అధికారులకు మాత్రం ఆదేశాలు జరిచేయ్యాక పోవడం బాధాకరం కానీ జన్మదిన కార్యక్రమాలు చేసుకొమ్మని పంచాయతీ రాజ్ శాఖమంత్రి జిల్లాపార్టీ అధ్యక్షులు ఆదేశాలుజారిచేసి తుచ తప్పకుండ జన్మదిన దిన కార్యక్రమాలు చేస్తున్న మని కాంగ్రెస్ నాయకులు షోషల్ మీడియాలో పత్రికలో ప్రచారం చేసుకోవడం మంచిదే కావొచ్చు కానీ వర్షాలకు దళితుల ఇండ్లు కూలిపోతే ఆదేశాలు ఎందుకు ఆదేశాలు జరిచేయ్యలేదో చెప్పాలని అన్నారు అదే విదంగా ఇప్పటికైనా ఆదివాసీ దళిత బహుజన వర్గాలప్రజలు ఎడతెర్పిలేకుండా కురస్తున్న వర్షాలకు ఏజెన్సీ ప్రాంతాల లో ఇండ్లు కూలిపోయిన వారికీ పంచాయతీ రాజ్ శాఖమంత్రి ప్రభుత్వ అధికార్లకు మీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆదేశాలు జారిచేసి నష్టపోయిన రైతులకుకాంగ్రెస్ పార్టీ అధికారపార్టీ కాబట్టే కాంగ్రెస్ నాయకులకు ఆదేశాలు జారిచేసి వర్షాల వలన నష్టపోయిన ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలకు రైతులకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ఆదేశాలు జరియాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిసాన్ మోర్చా ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జాడి రామరాజు నేత అన్నారు

# అజ్ఞానమనే చీకటిని తొలగించి



జ్ఞాన జ్యోతిని అందించే వారే గురువు

శ్రీ సత్య సాయి ధ్యాన మండలి యోగ గురువు గుంటి శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : ప్రతి మనిషి జీవితంలో విద్య ద్వారా అందరిలో అజ్ఞానమనే చీకటిని తొలగించే వారే గురువని శ్రీ సత్య సాయి ధ్యానమండలి యోగా గురువు గుంటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అపూర్వ దివ్యాంగుల రెసిడెన్షియల్ పాఠశాల నందు గురు పౌర్ణమి సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేసి మాట్లాడారు. తల్లిదండ్రులే ప్రధమ గురువులని వారిని అందరూ కూడా గౌరవించాలని, వారి మాటలను శాసనంగా భావించాలన్నారు. విద్యను అందిస్తున్న గురువుల పట్ల భక్తి శ్రద్ధలు కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాగి శ్రీనివాసచారి, బాలాజీ నాయక్, కొమిరిశెట్టి ఆంజనేయులు, కొలిశెట్టి శ్రీనివాస్, శర్విరాల రాంబాబు, దేవేంద్ర చారి నాగేంద్ర చారి భాస్కరాచారి, సాయి మనోజ్, కార్తీక్, నాగేందర్, గూడూరు నాగేశ్వరరావు, నాగేందర్, బి.సాయి చరణ్, కీర్తన, సుమతి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు జరిపించిన సుశ్రుత గ్రామీణ వైద్యుడు అంబటి రాజయ్య

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి (ఆత్మకూర్ ఎం)



ఆత్మకూరు మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య వారి కుటుంబ సభ్యులతో కలిసి సాయిబాబా ఆశీస్సులు తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి రాజయ్య మాట్లాడుతూ మండల ప్రజలకు , సుశ్రుత గ్రామీణ వైద్య సోదరులకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు సాయిబాబా ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని అన్నారు .

## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్‌జి

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం, రైతులకు రుణ మాఫీ చేసిన సందర్భంగా దేవలమ్మ నాగవరం గ్రామంలో రైతులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆద్వర్యయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ పార్టీ అన్న మాటను నిలబెట్టిందని మాట అంటె తప్పకుండ చేసి తీరుతుందని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు వరకాంతం జంగారెడ్డి అన్నారు.ఎవరు ఎన్ని అన్న కాని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతుందని అన్నారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తో చౌటుప్పల్ ప్రాంతం అభివృద్ధి చెండుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అద్యక్షులు జక్క సుధాకర్ రెడ్డి సురుగు శ్రీను, బొమ్మ మైసయ్య రాసాల జంగయ్య పన్నాల రాజు రెడ్డి, బొమ్మ లింగస్వామి,సురుగుమల్లేశ్ బొమ్మ తిరుమల్ చింతల గణేశ్ బిట్టు రాము, బొమ్మ నరసింహా పెంబల్ల రాములు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి - చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



ఆషాడ మాస బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శ్రీరాములు అందెల ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 21 (చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని రావిరాల మరియు మంకల్ గ్రామాలలో ఆషాడ మాసం బోనాల ఉత్సవాలలో పాల్గొన్నారు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ , రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ల వీరేందర్ గౌడ్ ఈ సందర్భంగా వారు అమ్మవారి ఘటాలకు మరియు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలందరికీ ఆషాడ మాసం బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే ఆ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అలాగే వర్షాలు సకాలంలో కురవాలని, రైతాంగం సంతోషంగా ఉండాలని ఆ అమ్మవారిని కోరుకున్నట్టుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి , తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటెకర్ మధుమోహన్, కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, మౌనిక మహేందర్ ముదిరాజ్, బోధ యాదగిరిరెడ్డి, జై రాజ్, బాకీ విలాస్, బిజెపి సీనియర్ నాయకులు కాటం భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలను దర్శించుకున్న ఎంపీ ఈటెల రాజేందర్





ఎంపీ ఈటెల రాజేందర్ శాల్వతో సత్కరించిన బిజెవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ప్రజా గొంతుక /జులై 21/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

ఆషాడ బోనాలు పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపల్ పరిధిలో శిద్యంతి కాలనీ పెద్దల సమక్షంలో లోనిపలు వార్డులలోని దేవాలయాలలో అమ్మవార్లను దర్శించుకొని ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ ఈటల రాజేందర్ అమ్మవారి బోనాల జాతరలో ఎంపీ ఈటెల రాజేందర్ గ్రామదేవతలను బోనాల జాతరలో పాల్గొన్ని, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసినారు అనంతరం మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు శంషాబాద్ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజల మీద ఉండాలని ఈ సంవత్సరం రైతులకు సకాలంలో వర్షాలు రావడం పాడిపంటలు బాగా పండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ కు షాలువతో సత్కరించిన బీజేవైఎం నాయకులు మేకల ఆనంద ముదిరాజ్,ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్, బీజేపీ పార్టీ నాయకులు, కాలనీ పెద్దలు నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



ఎస్సై జి అశోక్ రెడ్డి
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల నిరంతరంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు వహించాలని ఎస్సై జి.అశోక్ రెడ్డి కోరారు. రైతులు వర్షం పడుతున్నప్పుడు కరెంటు మోటార్ల వద్దకు వెళ్లకూడదని, మానేరు వాగులు ఉదృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున పరివాహక ప్రాంతాలైన గుండ్ల పల్లె.కనగర్తి పొత్కపల్లి,అదేవిధంగా రూపు నారాయణపేట.ఇందుర్తి. గుంపుల.గూడెం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు వ్యవసాయ కూలీలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు వర్షాలు విస్తారంగా పడుతున్నందున. విద్యుత్ స్తంభాలు నానిన గోడలను తాకకూడదని, సూచించారు. పాత ఇంటి గోడల వద్ద ఉండకూడదన్నారు. ప్రయాణ నమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయినా రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు.చెరువులు,వాగులు, కుంటలు నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహిం చినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదని కోరారు ఏదన్నా ప్రమాదం ఏర్పడితే 100కు డయల్ చేయాలని కోరారు.

## శంషాబాద్ మున్సిపాలిటీ లో పోచమ్మ, మైసమ్మ బోనాల పండుగ


హాజరైన చేవెళ్ల కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చింతల నందకిషోర్ గుప్తా ప్రజా గొంతుక /జూలై 21 / రంగారెడ్డి జిల్లా బ్యూరో



ఆషాడ బోనాలు పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపల్ పరిధిలో పలు వార్డులలోని దేవాలయాలలో అమ్మవార్లను దర్శించుకొని ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చింతల నందకిషోర్ గుప్తా, ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ...వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

# సాయి బాబా మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి





గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం వేకువ జాము నుంచే భక్తులు సాయిబాబా ఆలయానికి పోటెత్తారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి లోని శ్రీ దత్త సాయి క్షేత్రంలో గురు పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ దత్త సాయి మందిరంలో సాయిబాబాకు ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు కొంగ్ర కోటేశ్వర చార్యులు తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు మందిరానికి చేరుకొని బాబాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కూన బిక్షపతి, సూర్య ప్రకాశం, గద్ద కొమురెల్లి, మాడిశెట్టి తారాబాయి, మండల సురేందర్, మేకల వెంకన్న, డాక్టర్ సుధాకర్, చంద్రశేఖర్ గుప్తా, మార్పాటి రామ్ రెడ్డి, కొంగల రామచంద్రారెడ్డి, మీస రాజు, భూపతి సుధాకర్, ఆదరి శ్రీనివాస్, శిఖ బాబు, కూన చంద్రయ్య, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం



గోపాల్ పేట:- మండల కేంద్రం లో బుద్ధారం గ్రామానికి చెందిన పానుగంటి పద్మ (24) వనపర్తి గ్రామానికి చెందిన గంధం రాజు తో మూడు నెలల క్రితం వివాహం జరిగింది కొన్ని రోజుల నుంచి భార్య భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి వారం రోజుల క్రితం పద్మ తండ్రి తన ఇంటికి తీసుకొచ్చాడు శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటి నుంచి పద్మ వెళ్ళిపోయింది పద్మ సోదరుడు శివశంకర్ గోపాల్ పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 21 ( చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం పరిధి,.తుక్కుగూడ మున్సిపాలిటీ లో రావిర్యాల, మంకాల గ్రామాల్లో ఆషాడ మాసం గ్రామ దేవతల బోనాల ఉత్సవాల కార్యక్రమం లో భాగముగా ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ,,. ప్రజలందరికి ఆషాడ మాసం అమ్మవారి బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు అమ్మవారి దయవలన తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విరాజిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్టుగా తెలిపారు,..అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రదాత మాజీ ముఖ్యమంత్రి.కెసిఆర్ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్టుగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కురుస్తున్న వానలు పొంగి పొర్లుతున్న వాగులు...



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //వెంకటాపురం ప్రతినిధి జులై 21:

వెంకటాపురం మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.పాలెం వాగు ప్రాజెక్టు దిగువ ప్రాంతంలో వర్షం నీరు అధికంగా చేరడంతో క్రింది గ్రామాల్లో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.వెంకటాపురం మండలం పరిధిలోని పాత్రపురం గ్రామం సమీపంలో ఉన్న బల్లకట్టు వాగు ఉదృతంగా ప్రవహించడంతో దగ్గరలో ఉన్న నివాస ప్రజలు ఏ క్షణంలో ఏమి జరుగునోనని భయభ్రాంతులకు గురౌతున్నారు. గత సంవత్సరం కూడా వరద ముంపు కు ప్రజలు అనేక ఇబ్బందులకు గురైనటువంటి పరిస్థితులు ఉన్నాయి. ముందస్తు చర్యలను చేపట్టాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## షిరిడి సాయినాథుడి సన్నిధిలో మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 21 (చిక్కిరి శ్రీకాంత్)

గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి గురు పౌర్ణమి సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని కొంగర కాలన్ లో శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా వారి 13వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ పెద్దలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్న వనపర్తి తుడిమేగారెడ్డి



గోపాల్ పేట:- మండల కేంద్రంలో హనుమాన్ల గడ్డ రాంనగర్ కాలనీ చెందిన ఎర్రనాగుల రాజు 46 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి ఉమ్మడి మండల ఇన్చార్జి సత్యశిల్లారెడ్డి ద్వారా వారి అనుచరులచేత 5000 రూపాయలు ఎర్రనాగుల రాజు భార్య రాధాకు ఆర్థిక సాయం గా అందజేశారు రాజుకి ఇద్దరు ఆడపిల్లలు, ఒక్క బాబు ఉన్నారు రాజు కుటుంబానికి అన్నివేళలా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గోపాల్ పేట టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు మంగదొడ్డి నాగశేషి యాదవ్ యూత్ అధ్యక్షుడు ఎం.డి బాలపీరు మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య కేతపెల్లి వెంకటయ్య శాంతయ్య మెకానిక్ శంకర్ మేస్త్రి శివ కొంకలి కృష్ణయ్య, టైలర్ కిషోర్ బాలయ్య శివాలు వెంకటేష్ శ్రీశైలం భాస్కర్ రాములు శివుడు కుర్మయ్య కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/జులై 21 :

చిన్నంబావి మండలంలో నిరంతరంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు వహించాలని ఎంపీడీవో రమణ రావు,ఎంపిఓ రామస్వామ, కోరారు. రైతులు వర్షం పడుతున్నప్పుడు కరెంటు మోటార్ల వద్దకు వెళ్లకూడదని, వాగులు ఉదృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున పరివాహక ప్రాంతాలలు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు వ్యవసాయ కూలీలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు వర్షాలు విస్తారంగా పడుతున్నందున. విద్యుత్ స్తంభాలు నానిన గోడలను తాకకూడదని, సూచించారు. పాత ఇంటి గోడల వద్ద ఉండకూడదన్నారు. ప్రయాణ నమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయినా రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు.చెరువులు,వాగులు, కుంటలు నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదని కోరారు ఏదన్నా ప్రమాదం ఏర్పడితే 100కు డయల్ చేయాలని కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు వినతి.

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



కొడవటూర్ సిద్దేశ్వర స్వామి ( సిద్దుల గుట్ట ) గుడి ని ప్రభుత్వ పరంగా అభివృద్ధి చేయాలని మరియు శాసన మండలి లో ప్రస్తావన చేయాలి. బచ్చన్నపేట మండలం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం తో పాటు కొడవటూర్ సిద్దుల గుట్ట ను ప్రభుత్వ పరంగా అభివృద్ధి చేసి, నిధులు మంజూరు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు జనగాం జిల్లా పర్యటన లో భాగంగా డిసిసి జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో పర్యటన నేపథ్యంలో భాగంగా తీన్మార్ మల్లన్న టీం జనగాం జిల్లా కోఆర్డినేటర్, టీం సీనియర్ నాయకుడు తుప్పతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు,దీనికి ప్రతిగా తీన్మార్ మల్లన్న స్పందిస్తూ తప్పకుండా బచ్చన్నపేట కు జూనియర్ కాలశాల మంజూరు తో పాటు సిద్దుల గుట్ట అభివృద్ధి కోసం మండలి లో ప్రస్తావించి నిధులు మంజూరు చేపిస్తామని అయన అన్నారు, కార్యక్రమం లో తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు మంద దిలీప్, నాయకులు చిర్ర వీరాస్వామి, గండి ప్రవీణ్, ఆత్మకూరి సునీల్ కుమార్, యాకన్నా, చింతల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మొగుళ్ల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / బచ్చన్నపేట మండలం



చేర్యాల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగుళ్ల రాజిరెడ్డి

జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పడమటి కేశపూర్ మాజీ సర్పంచ్ గిద్దల రమేష్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది యువకులు బచ్చన్నపేట మండలం నుండి పాల్గొని వారికి పూల బొకే అందించి, కేక్ కట్ చేపించి, శాలువలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానం

### ఎంపీ ని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకట చారి

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితమైన నల్ల నాగుల శ్వేత వెంకట చారి మర్యాదపూర్వకంగా కలిశారు. చేర్యాల మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి రావలసిందిగా వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, డైరెక్టర్లు. మద్దూరు మండల్ శాఖ అధ్యక్షులు మేక మల్లేశం, దూల్మిట్ట మండల అధ్యక్షులు కొల సాయిలు, జిల్లా నాయకులు చెక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి , బేక్కంటి దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్ ,మద్దూరు మండల ప్రధాన కార్యదర్శి వుట్ల శ్రీధర్ రెడ్డి, దూల్మిట్ట మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గద్దల మహేందర్, కాంగ్రెస్ నాయకులు పాలిత్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

### కొమురవెల్లి మల్లన్న దేవస్థానానికి విచ్చేసి దర్శనం చేసుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నీ మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి, నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్


ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



# గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్సీ కి సీపీఎం వినతి.

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని 174 సర్వే నెంబర్ లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇండ్ల పట్టాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని వారికి పట్టాలి ఇచ్చి సహకరించాలని వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిపిఎం వినతి పత్రాన్ని సమర్పించారు,ఈ సందర్భంగా సిపిఎం బచ్చన్నపేట మండలం ఇన్చార్జి సుంచు విజేందర్ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అయిన తీన్మార్ మల్లన్న కొమురవెల్లి నుండి జనగామ కు వస్తున్న సందర్భంగా బచ్చన్నపేటలో సిపిఎం బృందం తీన్మార్ మల్లన్న కలిసి వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా తీన్మార్ మల్లన్న సానుకూలంగా స్పందించి మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి గుసవాసులకు పట్టాలు వచ్చే విధంగా సహకరిస్తానని వారు అన్నారని ఆయన తెలిపారు,అదేవిధంగా గుడిసెలు వేసుకున్న గుడిసె వాసుల కాలనిలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట అయినా సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు మరియు సొంత ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలంతోపాటు ఐదు లక్షల రూపాయలు ఇస్తానన్న హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. అక్రమంగా పేదలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రామగల్ల అశోక్, భూ పోరాట కన్వీనర్ పర్వతం నర్సింహులు, కడకంచి బాలరాజ్, చింతల కరుణాకర్ ,సమ్మయ్య, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.




# భూమిపై పెట్టుబడి భవిష్యత్ తరాలకు భరోసా

## మైపిల్ హెూమ్స్ వెంచర్ అధినేత యెల్లంల సంజీవ రెడ్డి







**ప్రజా గొంతుక //యాదాద్రి/యాదగిరిగుట్ట) జులై 21**

భవిష్యత్ లో ఆర్థికంగా ఎదగాలనుకునే వారికి మా ఎస్వీ కనక మైపిల్ హెూమ్స్ వెంచర్ లో ప్లాట్స్ పై పెట్టుబడి ఒక సువర్ణ అవకాశం అని ఎస్వీ కనక మైపిల్ హెూమ్స్ వెంచర్ అధినేత యెల్లంల సంజీవ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంల్లోని మల్లాపురం గ్రామ శివారులో ఎస్వీ కనక వారి మైపిల్ హెూమ్స్ వెంచర్ నీ ఆదివారం అంగరంగా వైభవంగా ప్రారంభించారు.మొదటగా వెంచర్స్ అధినేత యెల్లంల సంజీవ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం మొదలుపెట్టారు.అనంతరం కార్యక్రమానికి వచ్చిన పలు వెంచర్స్ అధినేతలు,రాజకీయా నాయకులను,ప్రజా ప్రతినిధులను స్టేజి మీదికి ఆహ్వానించి వెంచర్ యొక్క ప్రత్యేకతల గురించి అలాగే మైపిల్ హెూమ్స్ లోనే పెట్టుబడి ఎందుకు పెట్టాలి అనే అంశాలపై మార్కెట్ సిబ్బందికి, కస్టమర్లకు వివరించారు. అనంతరం మార్కెటింగ్ సిబ్బంది . కస్టమర్లు వెంచర్ నీ పరిశీలించి అందులో సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అన్ని సౌకర్యాలతో వెంచర్ ప్రారంభించడంతో పెట్టుబడి పెట్టే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని వారు తెలిపారు.మీరు ఇప్పుడూ పెట్టబోయే చిన్న పెట్టుబడి రేపు మిమ్మల్ని లక్షాదీకారిని చేస్తుందని , భూమి పై పెట్టిన పెట్టుబడి ఎప్పుడూ లాభాన్నే ఇస్తుందని అన్నారు. యాదాద్రి కి అతి సమీపంలో ఉండడం మా వెంచర్ ప్రత్యేకత అని అన్నారు.ఇక్కడి నుండి రైల్వే స్టేషన్ కేవలం 10 నిమిషాల ప్రయాణం, భువనగిరి బస్టాప్ 20 నిమిషాల ప్రయాణం అన్నారు, వైటిడిఏ, రేరా అనుమతులతో పేద మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండే ధరలతో వెంచర్ ప్రారంభించాం అని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులను సంజీవ రెడ్డి పులా బొకెలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంపద ప్రాజెక్టు ఎండీ సునీల్ కుమార్,నరేందర్ కుమార్,రాము,రమేష్,ఉదయ్, స్థానిక రాజకీయ నాయకులు,ప్రజా ప్రతినిధులు, మార్కెటింగ్ సిబ్బంది, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు